ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును.
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 65 | గురువారం 4 డిసెంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



# విద్యుత్ చార్జీలు
## పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదు

- రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి
- రైతన్నకు అండగా ఉండడమే మా విధానం
- గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం
- నల్లజర్ల రైతన్నా మీకోసంలో సీఎం చంద్రబాబు

**కాకినాడ, డిసెంబర్ 3 :**
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం..
2లో



## అభివృద్ధిలో అందరి
# భాగస్వామ్యం అవసరం

- మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా ఉండాలి
- గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు
- జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం


2లో

## పవన్‌కళ్యాణ్
# వ్యాఖ్యలు దురదృష్టకరం

- కొబ్బరి చెట్ల నష్టానికి తెలంగాణవాసుల దిష్టి అనడం హేయం
- ఆంధ్ర- తెలంగాణ మధ్య ప్రాంతీయ విద్వేషాలు తగదు
- పవన్ వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి..
- ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల


2లో

## కూటమి ప్రభుత్వంలో
# అందరికీ అన్యాయం

- బాధితులపైనే పోలీస్ కేసులు..
- స్థానిక సంస్థల్లో వైసీపీ గెలుపుకోసం శ్రమిద్దాం
- కార్యకర్తల రెక్కల కష్టం, జగనన్న ప్రజాదరణతోనే పార్టీ మనుగడ..
- ఎంపీ అవినాష్..



**పులివెందుల, డిసెంబర్ 3 :**
కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ అన్యాయం జరుగుతోందని ఎంపీ అవినాష్‌రెడ్డి ఆరోపించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గూండాలు దౌర్జన్యం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై పులివెందులలో వైఎస్సా ర్సీపీ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్సీపీ నేత వైఎస్ మదన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామ, వార్డు, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీ నేతలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచ సంస్కృతి అంటూ ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ జెండా ( మిగతా 2లో)

## మహిళలకు శుభవార్త
# తిరుమలకూ ఉచితం

- ఉచిత బస్సు ప్రయాణానికి మరింత సడలింపు
- తిరుమల ఘాట్ రూట్‌లో ఇక నుంచి ఉచితం
- ఎలక్ట్రిక్, ఏసీ బస్సుల్లోనూ..
- 1050 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి



**అమరావతి, డిసెంబర్ 3 :**
మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్తను అందించింది.ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకానికి అనూహ్య స్పందన కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిరంతరం ఈ పథకం అమలును నేరుగా సమీక్ష చేస్తోంది. కాగా.. పథకం వినియోగించుకుంటున్న మహిళలకు మరో గుడ్ న్యూస్ అందింది. ఈ పథకం మరింతగా విస్తరించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఆదరణ పెరుగుతోంది. ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకానికి భారీ స్పందన కనిపిస్తోంది. ఇప్పటికే పలు కేటగిరీల బస్సుల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు. కొన్ని కేటగిరీలను మాత్రం మినహాయించారు. తొలుత ఘాట్ రోడ్ల సర్వీసుల్లో పథకం అమలు చేయరాదని భావించారు. అయితే, ( మిగతా 2లో)

## రైతన్నలూ..ప్రకృతి
# వ్యవసాయం చేయండి

- రైతన్నల సంక్షేమానికి పెద్దపీట..
- వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం
- ప్రకృతి వ్యవసాయ సాగుకు ఆసక్తి కనబరచాలి
- అన్నదాతలకు హోంమంత్రి అనిత సూచన..


2లో

# శివ స్వాములకు ఉచిత దర్శనం


7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాల రద్దు



**నంద్యాల, డిసెంబర్ 3 :**
శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాన్ని రద్దు చేసింది దేవస్థానం. శివస్వాములకు మాత్రమే విడతల వారీగా స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది. ఆన్‌లైన్ ద్వారా భక్తులు భారీగా స్పర్శదర్శనం కోసం నమోదు చేసుకుంటున్నారు. భక్తులు భారీగా తరలివస్తుండటం, మరోవైపు శివస్వాములు కూడా మాల తీయడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో స్పర్శ దర్శనానికి సమయం పడుతోంది. ఈ క్రమంలోనే ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పించాలని దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, సాధారణ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
# కొత్తపోస్టులు

- రాష్ట్ర వ్యాప్తంగా 1,146 పోస్టులు భర్తీకి అనుమతి
- 7వ తేదీలోగా భర్తీ ప్రక్రియ పూర్తీ చేయాలి
- అకడమిక్ ఇన్‌స్పెక్టర్ల పేరుతో నియామకాలు
- ఎస్టీటీలకు రూ 10వేలు స్కూల్ అసిస్టెంట్లకు రూ 12,500లుగా ఖరారు..



**అమరావతి, డిసెంబర్ 3 :**
ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు పాఠశాల విద్యాశాఖ అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,146 మంది నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందులో సబ్జెక్టు టీచర్ల తో పాటుగా ఎస్జీటీలు ఉన్నారు. వారి వేతనాలను ఖరారు చేసింది. ఈ నెల 7వ తేదీ లోగా భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్దేశించింది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది.ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం పైన నిర్ణయం తీసుకుంది. తాజాగా గైడ్ లైన్స్ ఖరారు చేసింది. సుదీర్ఘకాలం కిందట రెగ్యులర్ టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వలంటీర్లు పనిచేసేవారు. తాత్కాలిక ప్రాతిపదికన వారిని తీసుకొని పారితోషికం చెల్లించే విధానం అమల్లో ఉండేది. ఇప్పుడు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ (విద్యా వాలంటీర్) పేరుతో ఆ విధానాన్ని తిరిగి ఇప్పుడు ప్రవేశపెట్టారు.ఇటీవల మెగా డీఎస్సీతో భారీఎత్తున టీచర్లను భర్తీ చేసినప్పటికీ.. ఇంకా ఖాళీలున్న చోట్ల ఇన్‌స్ట్రక్టర్లను నియమించనున్నారు. వీరి నియామకానికి అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వు లు జారీచేసింది. 1,146 పోస్టుల్లో ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి అనుమతిచ్చింది. అందులో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 892, ఎస్జీటీ 254 ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్‌కు నెలకు రూ.12,500, ఎస్జీటీకి రూ.10 వేలు పారితోషికంగా చెల్లిస్తారు.కాగా, అయిదు నెలల కాలం వీరు విధుల్లో ఉంటారు. ఇందుకోసం రూ.8.21 కోట్లను సమగ్రశిక్ష నిధులు కేటాయించారు. ఈనెల 8 నుంచి విధుల్లోకి వచ్చే ఇన్‌స్ట్రక్టర్లు మే 7వ తేదీ వరకు కొనసాగుతారు. ఆ తర్వాత ఆటోమేటిక్‌గా టెర్మినేట్ అవుతారని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. అత్యధికంగా హిందీ స్కూల్ (మిగతా 2లో)

## తెలంగాణ రైజింగ్‌కు
# ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్..
- తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని విన్నపం
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం..
- ఉత్తర భారతదేశంలో తనను పాపులర్ చేస్తున్నారన్న రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 3 :**
దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. (మిగతా 2లో)

# అన్ని వర్గాలకూ అన్యాయం

(మొదటి పేజీ (తరువాయి)

ఎగరేస్తామన్నారు. వైఎస్సార్సీపీ విజయంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధిరావాలని అవినాష్రెడ్డి అన్నారు. కమిటీల ఎంపిక విషయంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ఎంతో కష్టపడి, ఇష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మన పార్టీ ఇన్ని సంవత్సరాలుగా గట్టిగా మనుగడ సాగించిందంటే అది దివంగత నేత వైఎస్సార్ ఆశీస్సులు, జగనన్న ప్రజాదరణ, ముఖ్యంగా కార్యకర్తల రెక్కల కష్టం" అని అవినాష్రెడ్డి పేర్కొన్నారు.

"చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఏడాదికి 18 వేలు వంటి పథక పథకాలను అటకెక్కించారు. పులివెందులలో మెడికల్ కాలేజీ 50 సీట్లను వెనక్కు పంపిన నీచమైన ప్రభుత్వం ఇది. పులివెందుల ప్రాంతంలో అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజ్ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి టీడీపీ నాయకులకు లేదు. అందుకే ఆ పార్టీ నాయకులు క్రైంను నమ్ముకున్నారు...పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో పోలీసుల అండతో యథేచ్ఛగా టీడీపీ గుండాలు దౌర్జన్యాలు చేశారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్తో పాటు ఇతర నాయకులను దాడులు చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టే పరిస్థితి అందరూ చూశారు. అయినా కూడా పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచమైన సంస్కృతి. ఇలాంటి దారుణమైన పోలీసు వ్యవస్థను ఎప్పుడూ చూడలేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ గుండాల దౌర్జన్యాలు, పోలీసులను ధైర్యంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుపుతాం" అని అవినాష్రెడ్డి చెప్పారు.

# విద్యుత్ చార్జీలు పెంచం

(మొదటి పేజీ (తరువాయి)



అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి ఆహ్వానం

(మొదటి పేజీ (తరువాయి)



ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు రావాలని ప్రధానిమోడీ, కేంద్రమంత్రులు రాజ్నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

# అందరిభాగస్వామ్యం అవసరం

అమరావతి, డిసెంబర్ 3 :

జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

# తిరుమలకూ ఉచితం

(మొదటి పేజీ (తరువాయి)

మహిళల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు తిరుమల కు వెళ్లే ఘాట్ రోడ్లలోనూ అమలు చేస్తున్నారు.కాగా.. ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం మరింత విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఇక నుంచి సిటీలు, పల్లెటూర్లకు తిరిగే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో కూడా ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ నిర్ణయం మహిళా ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రస్తుతం గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు.ఏపీఎస్ఆర్టీసీకి త్వరలోనే 1050 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నట్లు సీఎం చంద్రబాబు తాజాగా చేసిన సమీక్షలో వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం, పెరుగుతున్న పర్యావరణ పరిరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బస్సులను తీసుకువస్తున్నారు. భవిష్యత్తులో కొనుగోలు చేసే ప్రతి కొత్త బస్సు కూడా ఎలక్ట్రిక్ బస్సే ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రానికి మొత్తం 1050 విద్యుత్ బస్సులు త్వరలోనే రానున్నాయి.వీటిని రాష్ట్రంలోని వివిధ డిపోలకు కేటాయిస్తారు. ఈ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయణ సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా ప్రస్తుతం అమల్లో ఉన్న కేటగిరీలే కాకుండా మహిళలకు ఈ బస్సుల్లోనూ అవకాశం దక్కుతుంది. అయితే.. పల్లెలకు కూడా ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మహిళలకు ప్రయోజన కరంగా మారనుంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త పోస్టులు

(మొదటి పేజీ (తరువాయి)

అసిస్టెంట్ 300, తెలుగు స్కూల్ అసిస్టెంట్ 130 పోస్టుల్లో ఇన్స్ట్రక్టర్లను తీసుకోనున్నారు. మండల స్థాయిలో ఎంఈవో ఖాళీలపై ప్రకటన జారీచేస్తారు. అర్హులైన అభ్యర్థులు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి. ఈ రోజ (బుధవారం) నుంచి ఈ నెల 5 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఆ తర్వాత ఆ జాబితాలను ఎంఈవోలు డీఈవో కార్యాలయాలకు పంపుతారు. వారి అకడమిక్, ప్రొఫెషనల్ అర్హత ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేస్తారు. అకడమిక్కు 75 శాతం, ప్రొఫెషనల్ అర్హతకు 25 శాతం వెయిటేజీ ఇస్తారు. కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ తుది ఎంపిక జాబితాను ఖరారు చేస్తుంది. ఈ ప్రక్రియను ఈనెల 7లోగా పూర్తి చేస్తారు. ఆ తర్వాత రోజు నుంచే అకడమిక్ ఇన్స్ట్రక్టర్లు విధులకు హాజరు కావాలి. ఏదైనా జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలని ఇన్స్ట్రక్టర్లకు పాఠశాల విద్యాశాఖ సూచించింది.

# రైతన్నలూ..! ప్రకృతి వ్యవసాయం చేయండి



అనకాపల్లి, డిసెంబర్ 3 :

రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అనిత అన్నారు. రైతుల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, రైతులు ప్రకృతి వ్యవసాయానికి మళ్లాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం గుడివాడ గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హోంమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని అన్నదాతలకు సూచించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజవర్గంలో సుమారు 30 వేల మంది రైతులకు రూ. 25 కోట్ల మేర సాయం అందించినట్లు చెప్పారు. తుపానులో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్టకరం



అమరావతి, డిసెంబర్ 3 :

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల నష్టానికి 'తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది' అని చేసిన వ్యాఖ్యలను పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతాయని, ఉప ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతారాహిత్యాన్ని చూపుతున్నాయని పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. పవన్ కళ్యాణ్ వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు. అయితే, ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదు అన్నారు. కొబ్బరి రైతులకు వెంటనే ఉపశమనం కల్పించాలి. కోనసీమ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని.. ఉప్పునీటి ముప్పును నివారించేందుకు అత్యవసర చర్యలు తీసుకోవాలి. ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలి. రూ.3,500 కోట్లు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కోనసీమ కొబ్బరి చెట్లపై కూటమి ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి అని షర్మిల పేర్కొన్నారు.

# ఆర్టీసిలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

## అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం.... దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే

## రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు...ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి, డిసెంబర్ 3 :



ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరఫున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ÷-లోర్లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.


కేక్ కోస్తున్న వైకాపా ల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

## జిల్లా వైసీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం


**యాడికి, డిసెంబర్ 3 :**
అనంతపురంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వైసిపి నాయకులు జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఉపేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి. మీసాల రంగన్న పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అనంత వెంకట్రామిరెడ్డి వికలాంగుల అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్‌కు తినిపించారు. ఈ సందర్భంగా అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వికలాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి చందడానికి అంగవైకల్యం ఏ మాత్రం అడ్డు కాదని పట్టుదలతో ముందుకెళ్లితే అనుకున్న వాటిని చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాజేష్, అర్బన్ అధ్యక్షుడు కాళేశ, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడు టీ వీరాపురం ఎంపిటిసి ఆంజనేయులు, శింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, కళ్యాణదుర్గం దొణస్వామి, బెనకల్లు రామాంజనేయులు, ఫకృద్దిన్, జి.శ్రీనివాసులు, నారాయణ స్వామి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


జిల్లా వైసీపీ వికలాంగుల అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

## చియ్యేడులో రైతన్న మీకోసం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 3 :**
అనంతపురం రూరల్ చియ్యేడు గ్రామం ఆర్ఎస్‌కెలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ, హెచ్‌ఓ, ఒవిహెచ్‌ఎ, గ్రామ పెద్దలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , పివికెకె అగ్రికల్చర్ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు.


రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


దత్తాత్రేయతో అనంత జిల్లా సీనియర్ బీజేపీ నేతలు

## బీజేపీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అనంత సీనియర్ నేతలు

**తాడిపత్రి, డిసెంబర్ 3:**
విజయవాడలో బుధవారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో అనంతపురం జిల్లా సీనియర్ బీజేపీ నేతలు పాల్గొన్నారు. జనసంఘ్ వ్యవస్థాపన నుంచి నేటి వరకు భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు విజయవాడలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన శింగరి శ్రీరంగయ్య, శింగరి లక్ష్మీనారాయణ, గుంతకల్‌కు చెందిన సూర్యనారాయణ, రత్నయ్యకు ఆహ్వానం అందింది. వీరు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.


మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో తాడిపత్రి బీజేపీ సీనియర్ నేతలు

## సొంత గ్రామంలో రోడ్డు వేయలేని

# మాజీ ఎంఎల్ఏ ప్రకాష్ రెడ్డి

### రైతుల కష్టాలు పట్టించుకోలేదు .. తోపుదుర్తిలో రూ.2.75 కోట్లతో విద్యుత్ స్టేషన్.. 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం.. ఎమ్మెల్యే పరిటాల సునీత ..

**ఆత్మకూరు, డిసెంబర్ 3:**
మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోతలు తప్ప చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన విద్యుత్ సబ్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2.72 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సిసి రోడ్లను కూడా ఆమె ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని ఐతే పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దద్దమ్మ దీనిని పూర్తి చేయలేక పోయారన్నారు. ఆయనకు ఎక్కడ చూసినా కమీషన్లు కావాలని అందుకే తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్థుడు ఆ సైకో అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆగిపోయి పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నిర్ణీత కాలంలోనే దీనిని పూర్తి చేసామన్నారు. అయితే ప్రారంభోత్సవం కాస్త ఆలస్యంగా జరిగిందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వలన తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాలలోని సుమారు 2వేల మంది ప్రజలకు రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. తోపుదుర్తి గ్రామంలో 24 గంటల ఫీడర్, తోపుదుర్తి వ్యవసాయ ఫీడర్, వేపచెర్ల ఫీడర్, పిండికుంట ఫీడర్లకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడుతానని ఇప్పుడు ఓట్లు వేసిన వేకపోయినా అందరూ నా వారేనన్నారు. గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించలేని వాడిగా మిగిలిపోయారన్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో 80 కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూసారన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విద్యుత్ లైన్లు మార్చే సమయంలో లైన్మెన్లు కూడా ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ఇకనుంచి ఇలాంటి వాటి విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ల మంజూరులో కూడా గతంలో పార్టీని చూశారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ ఉండకూడదన్నారు. గ్రామంలో పార్టీల కతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామంలో నూతనంగా మారెమ్మ ఆలయం నిర్మాణంతో పాటు పలు పనుల గురించి విజ్ఞప్తి చేశారని ఖచ్చితంగా వీటన్నిటిని త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.


స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



తోపుదుర్తిలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

# రాబోయేది వైసీపీ ప్రభుత్వమే

### గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ .. వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్ రెడ్డి..

**పామిడి, డిసెంబర్ 3:**
రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని ఆపార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్ రెడ్డి జోష్యం చెప్పారు. వైసీపీ అధినే, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సూచనలతో బుధవారం మండల పరిదిలోని దేవరపల్లి, అనుంపల్లి, ఖాదరపేట, కట్టకిందపల్లి గ్రామపంచాయతీల్లో పర్యటించిన ఆపార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరశిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా చుక్కలూరు దిలీఫ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్దే వైసీపీ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శున్యంగా మారిందని విమర్శించారు. ఇటీవల కాలంలో వైసీపీ శ్రేణులపై పాలకుల దాడులు, దౌర్జ్యనాలు అధికం అయ్యాయని రాబోయేది జగన్మోహనరెడ్డి ప్రభుత్వమే అని ఇప్పుడు దాడులు, దౌర్జ్యనాలకు పాల్పడుతున్న పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలో అనుంపల్లి, దేవరపల్లి సర్పంచులు నారయణస్వామి సూర్యనారాయణ, మండల వైస్ కన్వీనర్ నీలూరు హరనాథ్ రెడ్డి, నాయకులు చంద్రశేఖరరెడ్డి, దామోదరరెడ్డి, శివారెడ్డి, నక్కా ఓబుళేసు, శ్రీనివాసులు, లక్ష్మన్న, ఆదిశేషయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పామిడి సూరి తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల కార్యక్రమంలో మాట్లాడుతున్న చుక్కలూరు దిలీప్ రెడ్డి


మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాలు చేయిస్తున్న చుక్కలూరు దిలీప్ రెడ్డి

# అభివృద్ధికి అంగవైకల్యం ఏ మాత్రం అడ్డుకాదు

### ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం.. ఎంఈఓ జయానాయక్..

**పామిడి, డిసెంబర్ 3:**
వికలాంగులు అన్నిరంగాల్లో అభివృద్ది చెందటానికి అంగవైకల్యం ఏ మాత్రం అడ్డు కాదని పట్టుదలతో మందుకెళ్తూ అనుకున్న లక్ష్యాలను చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలువాలని ఎంఈఓ జయానాయక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని భవితా కేంద్రంలో ఐఈఆర్పీల ఆద్వర్యంలో బుదవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంఈఓ జయానాయక్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతిఒక్కరూ వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారితో ప్రేమగా వ్యవహరించాలని సూచించారు. ఎంఈఓ-2 సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ వికలాంగులు అభివృద్ది సాధించాలని కోరారు. అనంతరం బుద్ధిమాంద్యం వికలాంగులైన చిన్నారులకు మద్య కేకును కట్ చేసి వారికి బహుమతులను అందజేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఐఈఆర్పీలు లక్ష్మీప్రసన్న, జ్యోతీ, బుద్ధిమాంద్యం వికలాంగులైన చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


బుద్ధిమాంద్యం వికలాంగ చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న దృశ్యం


విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంఈఓ జయానాయక్


ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి పుష్పగుచ్చం అందజేస్తున్న తహసీల్దార్ సచిన్ రహర్

## ఏఎస్పీ రోహిత్‌ని కలిసిన తహసీల్దార్ సచిన్ రహర్

**తాడిపత్రి, డిసెంబర్ 3:**
స్థానిక సూపరింటెండెంట్ పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని తహసీల్దార్ సచిన్ రహర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిపత్రి తహసీల్దార్ బాధ్యతలుగా స్వీకరించిన సచిన్ రహర్ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందజేసి పలకరించారు.


బాబా ఫక్రుద్దీన్‌కు 5000 సహాయం చేస్తున్న స్నేహితుడు బాల సుంకయ్య

## కిడ్నీవ్యాధితో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయం

**యాడికి, డిసెంబర్ 3 :**
యాడికి మండల పరిధి లోని రాయలచెరువు గ్రామం నందు గత కొంతకాలం నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాబా ఫక్రుద్దీన్ నకు మెరుగైన వైద్యం కొరకు స్నేహితుడు బాలసుంకయ్య బుధవారం ఐదువేల రూపాయలు నగదు అందజేశారు. బాబా ఫక్రుద్దీన్ కుటుంబం నిరుపేద కుటుంబం. ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించేవాడు. అయితే కిడ్నీ వ్యాధి రోజురోజుకు తీవ్రమవుతుండడం తో ఆటో నడపలేని స్థితికి ఆరోగ్యం క్షీణించడంతో ఇంటి వద్దే ఉన్నాడు. ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోను , సమాజ సేవలో తమ వంతు సహాయ సహకారాలు అందించడంలోనూ స్థానిక లారీ యజమానులు ముందుంటారు. బాబా కుటుంబానికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకోవడం విశేషం . చిన్ననాటి మిత్రులు స్నేహితులు తనతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకున్న సహా విద్యార్థులు ఇతోదికంగా తమ వంతు ఆర్థిక సహాయ సహకారం చేస్తుండడం ఆలోచించాల్సిన విషయం. ఇలాంటి సందర్భంలోనే మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ఉండాలని , నీకు మేమున్నామని మిత్రులు భరోసా ఇస్తుండడం గమనార్హం. అందులో భాగంగా బుధవారం బాబా స్నేహితుడు బాలసుంకయ్య 5000 రూపాయలు నగదును అందజేయడం విశేషం. ఎవరైనా బాబాకు ఆర్థిక సహాయం అందించాల్సిన వారు ఫోన్ పే నెంబర్ 6281286469.. నంబర్‌కు పంపాలని తెలిపారు.


గీతా పారాయణం చేస్తున్న విద్యార్థులు

## ఇస్కాన్‌లో భక్తిశ్రద్ధలతో గీతా పారాయణం

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 3 :**
నగర శివార్లలోని ఇస్కాన్ మందిరంలో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో గీతా పారాయణం పఠించారు. నగరంలోని వివిధ పాఠశాల విద్యార్థులు దాదాపు 3,000 మంది భక్తి శ్రద్దలతో గీతా పారాయణం చేశారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్

**అనంతపురం, డిసెంబర్ 3 :**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ బుధవారం తాడేపల్లిలో కలిశారు. ఆయనతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, ఎస్టీ సెల్ నగర కార్యదర్శి యోగేష్ నాయక్‌లు వైఎస్ జగన్‌ను కలిశారు.





శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

## నేడు శ్రీ హేమావతి సిద్దేశ్వర స్వామికి లక్ష దీపోత్సవం

**అమరాపురం, డిసెంబర్ 3:**
మండల పరిధిలోని హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం. ప్రతి ఏటా 45 రోజులు చివరి కార్తీకమాసం పౌర్ణమి రోజు లక్ష దీపోత్సవం పూలరతోత్సవం, ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ పేర్కొన్నారు. లక్ష దీపోత్సవం, పూలరతోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని వారు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు.



రైతన్నలకు రాయితీ ఉలవలు పంపిణీ చేస్తున్న అధికారులు,టిడిపి నేతలు

## 80శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ

**బత్తలపల్లి, డిసెంబర్ 3 :**
రైతులు ఉలవలు సాగు చేయడానికి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేపట్టింది.బుధవారం మండలంలోని బత్తలపల్లి రైతు సేవా కేంద్రాలలో రైతులకు 10 కేజీల ఉలవల ప్యాకెట్ను 80శాతం రాయితీతో పంపిణీ చేశారు.రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో ఓబిరెడ్డి తెలిపారు. మండలంలోని 11 రైతు సేవా కేంద్రాలకు పది క్వింటాళ్ల చొప్పున ఉలవలు 110 క్వింటాళ్లు ఉలవలు మండలానికి సరపరా అయినట్లు తెలిపారు.రాయితీపై తీసుకున్న ఉలవలు సాగు చేసిన రైతులు ఈ- పంట నమోదు తప్పనిసరిగా చేయించాలని రైతులకు సూచించారు.బత్తలపల్లి రైతు భరోసా కేంద్రంలో బత్తలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ,యూనిట్ ఇన్చార్జి బత్తల మనోజ్,జూబ్లీహిల్స్ ఇన్చార్జ్ పల్లపోతుల శ్రీరాములు, ప్రభుత్వ అధికారి రామాంజినేయులు తదితరులు రైతులకు ఉలవలు పంపిణీ చేశారు.

## నాగరాజులుకు సన్మానం

**కొర్రపాడు భరణి కుటుంబీకులు ..**

**పుట్టపర్తి, డిసెంబర్ 3:**
రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు నాగరాజు బుధవారం శ్రీ సత్య సాయి సమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా చైర్పర్సన్ కొర్రపాడు భరణి, నాయి బ్రాహ్మణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ శ్రీ సత్య సాయి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తనవంతుగా నాగరాజు కృషి చేస్తున్నారని, ఆయన పుట్టపర్తికి హాజరు కావడం తమకెంతో సంతోషమని లక్ష్మీనారాయణ తెలిపారు.



నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర సభ్యులు నాగరాజును సత్కరిస్తున్న దృశ్యం

## నేడు శ్రీ దత్తాత్రేయ జయంతి

**అమరాపురం,డిసెంబర్ 3:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి పేర్కొన్నారు. బ్రాహ్మణి ముహూర్తం నందు గురువారం తెల్లవారుజామున రుద్రాభిషేకం, శ్రీ గాయత్రీ దేవికి కుంకుమార్చన, శ్రీ అభయాంజనేయ స్వామికి రుద్రాభిషేకం, లలిత సహస్ర పారాయణం, గురు చరిత్ర పారాయణము, శ్రీ దత్తాత్రేయ స్వామికి పుష్ప అలంకరణ, సాయంత్రం కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు.



శ్రీ దత్తాత్రేయుడికి పూజలు నిర్వహిస్తున్న ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర స్వామి

# రైతన్నకు లాభం చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి ఎకరాకు నీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు .. ఎమ్మెల్యే సింధూర, కలెక్టర్ శ్యాం ప్రసాద్..**

**నల్లమాడ, డిసెంబర్ 3:**
రైతన్నకు లాభం చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నల్లమాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాకలెక్టర్ శ్యాం ప్రసాద్ తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు.నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతులకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు.మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని కొనియాడారు.నేడు రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రైతున్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాల కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింకర్లు , ఇతర రైతులకు 90 శాతం రాయితీతో అందిస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేలా మెరుగైన సాగునీటి విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం హంద్రీనీవా వంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయంలో రైతుకు పంట ఖర్చులు తగ్గించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి మండలానికి ఒక డ్రోన్ సౌకర్యం తో పంటలకు మందు పిచికారి ఎరువులు వేసే పద్ధతిని తీసుకొచ్చారన్నారు . అదేవిధంగా ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని పంట నష్టపోతే భీమా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని బంగారు పంటలు పండించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం రాయితీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సత్యసాయి జిల్లాలో పీఎం ధన ధ్యాన కృషి యోజన పథకాన్ని తీసుకొచ్చి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంట సాగు రైతులకు మేలైన దిగుబడులు సాధించే విధంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతిక విధానాన్ని అలవాటు చేసుకోవాలని అధిక పంట దిగుబడి సాధించేలా రైతులు ముందుకు రావాలని కోరారు కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి , జోనల్ 5 టిడిపి ఇన్చార్జ్ ఎల్ఐసి నర్సింహులు , జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పశుసంవర్ధక అధికారి సుబదాస్ , ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్ సిరికల్చర్, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రైతన్న మీకోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



రైతన్న మీకోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

# దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

**సమానంగా ఆదరించాలి .. ఎంఈఓ సుధాకర్ నాయక్ ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 3:**
సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఎవరికి తీసుకోరని, చిన్నచూపు చూసే ధోరణి విడనాడి వారిని సమానంగా ఆదరించాల్సిన అవసరం ఉందని ఎంఈఓ సుధాకర్ నాయక్ పిలుపునిచ్చారు. భవిత కేంద్రం, నార్త్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ దివ్యాంగుల పుట్టుక వారికి శాపం కాదని, సరియైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే వారు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం నుంచి లభించే సౌకర్యాలు, రిజర్వేషన్లు, దివ్యాంగుల చట్టం, అలవెన్స్ ల గురించి వివరించారు. భవిత సెంటర్లో పిల్లలకు లభించే ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ ఉపకారణాల గురించి వివరించారు. ఈ సౌకర్యాలను ఉపయోగించుకుంటూ పిల్లలను సెంటర్లకు తప్పక పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. భవిత కేంద్రం ఐఈఆర్టి బాలిరెడ్డి మాట్లాడుతూ పిల్లలను భవిత సెంటర్లో చేర్చిన తర్వాత వారిలో వచ్చిన మార్పులను అభివృద్ధిని వివరించారు.
ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రదర్శన రన్నింగ్ 100 మీటర్ల స్పోర్ట్స్ లో ప్రథమ సాధించిన చింటూ, ద్వితీయ స్థానంలో నిలిచిన సాబీబ్, 200 మీటర్ల రన్నింగ్ లో ద్వితీయ స్థానంలో నిలిచిన హర్షవర్ధన్ కు బహుమతులు ప్రధానం చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని, మిగిలిన పిల్లలు కూడా ఆటల పోటీల్లోనూ, చదువులోనూ రాణించాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఎంఆర్సి సిబ్బంది చంద్ర, బాలాజీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎంఈఓ సుధాకర్ నాయక్

# ముదిగుబ్బ మండలంలో రైతన్న మీకోసం జోరు

**గ్రామాల్లోనే రైతుల సమస్యల పరిశీలన.. జొన్నలకొత్తపల్లిలో ప్రత్యేక వర్క్‌షాప్ ..**

**ముదిగుబ్బ, డిసెంబర్ 3:**
రైతుల సమస్యలను గ్రామ దశలోనే స్వయంగా వినిపించి, వెంటనే పరిష్కారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "రైతన్న మీకోసం" రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహిస్తున్న ఈ రైతు-కేంద్రీకృత కార్యక్రమంలో అధికారులు రైతు పొలాల వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పరిస్థితులు సమీక్షిస్తున్నారు.

***గ్రామాల్లో పర్యటనల సందడి - ఫిర్యాదుల నేరుగా నమోదు ..***
నవంబర్ 24 నుంచి 29 వరకు అధికార యంత్రాంగం, అనుబంధ విభాగాధిపతులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించారు. పంట నష్టం, సాగునీటి కొరత, రాయితీలు, సబ్సిడీలు, బీమా సమస్యలు మార్కెట్%-%ఎంఎస్పి ఇబ్బందులు వంటి అంశాలను రైతుల నుండి నేరుగా సేకరించారు. గ్రామాల్లో జరిగిన పర్యటనలు రైతులకు పెద్ద ఆశాజ్యోతి అయింది.

***జొన్నలకొత్తపల్లిలో ప్రత్యేక వర్క్‌షాప్..***
డిసెంబర్ 3న జొన్నలకొత్తపల్లి రైతుసేవా కేంద్రంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమణప్ప, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి, గ్రామంలోని టిడిపి నాయకులు కొలసాని చంద్ర, నాగిరెడ్డి, జానీ, రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మొలకవేమల సచివాలయంలో బండి మల్లికార్జున, గుత్తా సురేందర్ నాయుడు, మదాసు గంగాధర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని 21 సచివాలయాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల సహాయకులు స్థానిక కూటమి నాయకులు రైతులు 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు%-%కేంద్రిత చర్చలు %-% సమస్యలపై ప్రత్యక్ష అభిప్రాయాలు జొన్నల కొత్తపల్లి లో జరిగిన వర్క్‌షాప్‌లో రైతుల వ్యక్తిగత ఫిర్యాదుల పరిష్కారం, ప్రస్తుత పంట పరిస్థితులపై సమగ్ర సమీక్ష, సాగునీటి కేటాయింపు, మోటార్ కనెక్షన్లు, సాగునీటి ప్రణాళికలు, పంట బీమా, ఇన్పుట్ సబ్సిడీ, ఆధునిక సాగు పద్ధతులు, అగ్రిటెక్ వినియోగం, నీటి సంరక్షణ, మైక్రో ఇరిగేషన్ పై శిక్షణ... వంటి అంశాలను అధికారులు రైతులకు వివరించారు. ప్రతి ఫిర్యాదునూ డిజిటల్‌గా నమోదు చేసి, శీఘ్ర పరిష్కారానికి సంబంధిత శాఖలకు పంపించినట్టు అధికారులు తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా 17 లక్షలమంది రైతులు 46.50 లక్షల ఎకరాల సాగుభూములు ప్రత్యక్ష లాభం పొందనున్నట్లు ప్రభుత్వం తుమ్మల మనోహర్ ప్రకటించింది. "రైతన్నా మీకోసం" ద్వారా గ్రామ స్థాయిలో సమస్యలను కనుగొని, శాశ్వత పరిష్కారాలు తీసుకురావడమే లక్ష్యమని వ్యవసాయ అధికారి రవీంద్ర స్పష్టం చేశారు. రైతు సమస్యల్ని ప్రాధాన్యంగా తీసుకున్న ప్రభుత్వం, పంట యాజమాన్యం, నీటి వినియోగం, ఆధునిక సాంకేతికత, మార్కెట్ వ్యవస్థ అన్ని రంగాలలో రైతుల్ని బలోపేతం చేసి, వ్యవసాయ రంగంలో శాశ్వత మార్పుల దిశగా ముందుకెళ్తుందని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పేర్కొన్నారు.



రైతన్న మీకోసం కరపత్రాలతో రైతులు



వర్క్ షాప్ లో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

## పేదలకు నిత్యావసరాలు పంపిణీ

**పుట్టపర్తి, డిసెంబర్ 3:**
పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసి చైర్ పర్సన్ కొర్రపాడు భరణి ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి భక్తులు లండన్ కు చెందిన పుష్ప పరమర్, వినుభాయ్, సునీత తదితరులు వస్తు సామాగ్రిని సమకూర్చారు. 150 మంది పేదలకు ఐదు కిలోల బియ్యం, రెండు కిలోల కంది బేడలు, ఒక లీటర్ ఆయిల్, రెండు కిలోల రాగి పిండి, రెండు కిలోల బెల్లం, ఉప్పు, చీరను అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాడు భరణి మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి విదేశీ భక్తాదులు పేదలకు సాయం చేయాలని ముందుకు రావడం సంతోషకరమన్నారు. బుక్కపట్నం కొత్తచెరువు ప్రాంతాల్లో గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఈ నిత్యవసర సరుకులను అందజేశామన్నారు. ఈ సందర్భంగా విదేశీ భక్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, భవాని, హరికృష్ణ, లక్ష్మీ ప్రసన్న, సాయి కృష్ణ, జున్ను, రాజు, నజీర్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం



పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

## 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ

**అగళి, డిసెంబర్ 3:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అగళి మండలంలో 80 శాతం రాయితీతో ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బుధవారం మండలం లోని అన్ని రైతు సేవ కేంద్రాలలో కూడా పంపిణీ చేయడం కూడా జరుగుతోందని తెలిపారు.10 కేజీల బస్తా పూర్తి ధర 560 రూపాయలు 80 శాతం రాయితీ 448 రూపాయలు కాగా రైతు వాటా 20 శాతం అనగా 112 రూపాయలు చెల్లించి 10 కేజీల బస్తాన్ని తీసుకోవచ్చు అని అన్నారు.ఉలవలు పంట పప్పు ధాన్యాలకి సంబంధించింది కాబట్టి దీన్ని విత్తడం ద్వారా నేలలో నత్రజని శాతం అనేటువంటిది పెరుగుతుందన్నారు. అదేవిధంగా నేలల్లో ఉండే వివిధ రకాల పోషకాలు కూడా మొక్కకు లభ్యమయ్యే అవకాశం పెరిగి నేల సారం కూడా పెరుగుతుందని తెలిపారు.కాబట్టి అవసరమైన రైతులు మాత్రమే ఈ ఉలవలను తీసుకొని పంట వేసి ఈ రబీ సీజన్ లో కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సీడ్ తీసుకొని వేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి పథకాలకి అనర్హులు అయ్యే అవకాశం ఉంది కాబట్టి నిజంగా అవసరమైన రైతులు మాత్రమే తీసుకొని పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాలి అని అన్నారు,ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవికుమార్, ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లికార్జున,రైతులు డాక్టర్ గోవిందరాజు, కుమార్, నాగప్ప, మల్లికార్జునప్ప, శివకుమార్,రైతు సేవ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ భూమిలో నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్..**

**తనకల్లు, డిసెంబర్ 3:**
తనకల్లు మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ పొలంలో 183 ఏ సర్వే నంబర్లో గత నాలుగు సంవత్సరాల నుండి నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేదలకు పట్టాలివ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. నివాసముంటున్న పేదలతో పాటు సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి బుధవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు. పేదలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాడుతామని నినాదాలతో మారుమోగింది కార్యాలయ అవరణం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరిస్తున్నారని గత నాలుగు సంవత్సరాల ముందే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బొంతలపల్లి 183 ఏ లో గల నాలుగు ఎకరాల 28 సెంట్ల స్థలంలో భూ పోరాటం చేసి పార్టీ జెండాలు నాటి పేదలకు గుడిసెలు వేపించామని అప్పటినుండి వారు అక్కడే నివాసం ఉంటూ టమోటా మండీలలో వ్యవసాయ కూలీలుగా కొంతమంది కార్మికులుగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని వారందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే పేదల పక్షాన నిలబడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అమరావతిలోని హైకోర్టులో కేసు నంబర్ %ష.్రా. చీశీ.12251 శీట% 2024 రిట్ దాఖలు చేయడం జరిగిందని ఈ స్థలంలో బడుగు బలహీన వర్గాల తో పాటు కార్మికులు కర్షకులు నివాసాలు ఉంటున్నారని ఈ విషయాలన్నింటినీ పరిశీలించి రెవెన్యూ అధికారులు పేదలకు న్యాయం చేయాలన్నారు. పేదల పట్టా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు రెవిన్యూ మంత్రి, కలెక్టర్ లకు కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారందరూ సముఖత వ్యక్తం చేసిన విషయం గుర్తు చేశారు. పేదలపై జులుం చూపే అధికారులు అదే బొ%శీ%తలపల్లి గ్రామ పొలంలో దాదాపు నూరు ఎకరాలు కబ్జాలకు గురైతే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. భారత కమ్యూనిస్టు పార్టీ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ మాట్లాడుతూ పేదల విషయంలో అధికారులు చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు పల్లె ప్రాంతాల్లో మూడు సెంట్లు ప్రకారం ఇక్కడ నివాసం ఉంటున్న పేద ప్రజలకు పట్టాలు మంజూరు చేసేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తూనే ఉంటామని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేసైన సాధించుకుంటామన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్కడ నివాసం ఉంటున్న పేద ప్రజలను గుర్తించి వారికి పట్టాలు మంజూరు చేసి పేదలకు న్యాయం చేయాలని మండల కన్వీనర్ రెడ్డప్ప అధికారులను కోరారు. కదిరి పట్టణ సహాయ కార్యదర్శి అసన్ ఏఐటియుసి జిల్లా నాయకులు మధు నాయక్ కదిరి టౌన్ కార్యదర్శి లియా కత్ అలీ మండల మహిళా నాయకురాలు సుగుణమ్మ మండల నాయకులు చౌడప్ప ఆనందు రవి మురళి రెడ్డప్ప గిరిజన సంఘం నాయకుడు రవి నాయక్ తోపాటు ఆ పొలంలో నివాసం ఉంటున్న పేదలు కార్మికులు కర్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నాయకులు

# పెద్దకడబూరు - ఆదోని రోడ్డు పనులు చేపట్టాలి

**సీపీఐ నేతల రాస్తారోకో**

**పెద్దకడబూరు, డిసెంబర్ 3 :**
పెద్దకడబూరు - ఆదోని ప్రధాన రోడ్డు పనులను చేపట్టాలంటూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పెద్దకడబూరు నుంచి బైచిగేరి అడ్డు రోడ్డు వరకు రహదారి గుంతలమయంగా మారి పోయిందన్నారు. దీంతో గర్భిణులు ఆదోనికి ఆసుపత్రికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వాహనదారులు సైతం కిందపడి తీవ్ర గాయాలు అయిన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు పనుల కోసం నిధులు మంజూరు చేసిందని, కానీ ఇంతవరకు ఎలాంటి పనులు జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఎలాంటి మార్పు లేదని తెలిపారు. మొన్న జిల్లా కలెక్టర్ పెద్దకడబూరు - బైచిగేరి రోడ్డుకు 6.4 కోట్లు రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారన్నారు. తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాయకులు బొడ్డన్న, ఆంజనేయ, సుభాన్, ఖాజా, ఇస్మాయిల్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి వీరేష్



సీపీఐ నాయకులు రాస్తారోకో చేస్తున్న దృశ్యం

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**పెద్దకడబూరు, డిసెంబర్ 3 :**
పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (మెయిన్) నందు బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి - 1 ఉస్మాన్ బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేష్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల తల్లిదండ్రులు ప్రతి రోజు విద్యార్థులను దివ్యాంగుల పాఠశాల భవిత కేంద్రానికి పంపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు భవిత కేంద్రం నందు అన్ని సదుపాయాలు కల్పించి విద్యను అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి అమ్మకు వందనం, స్కాలర్ షిప్, రవాణా అలవెన్స్, స్టైఫండ్ అలవెన్సు, ఇంటి వద్దకే విద్య వంటి కార్యక్రమాలు, ఆటల పోటీలు, సహపాఠ్య కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నవంబరు 26న కర్నూలులో జరిగిన దివ్యాంగుల ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజుమా రుక్సానా, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, వీరేష్, జాకీర్ బాషా, శైలజ, అరీఫా, ఐఆర్టీలు ఎర్రకోట గోపాల్, సుబ్బరాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో - 1 ఉస్మాన్ బాషా


విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# వ్యవసాయం-టెక్నాలజీ అనుసంధానంతో రైతుల ఆదాయం పెంపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 3:**
రైతుల ఆదాయం పెంపు, ఖర్చుల తగ్గింపు, భూమి సారవంతం పెంపు దిశగా ప్రకృతి వ్యవసాయం కీలక భూమిక పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వీక్షించి అనంతరం గ్రామ రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతోమాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పంటల ఆరోగ్యం, నేల ప్రాంతీయ జీవ వైవిధ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. రసాయనాల వినియోగం తగ్గించే, నేలలో జీవ క్రియాశీలత పెంచే విధానాలను రైతులు అమలు చేస్తే అధిక దిగుబడి సహజంగానే వస్తుందని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం గురించి మాట్లాడుతూ%ఔ%తక్కువ నీటితో అత్యధిక లాభం పొందే మార్గం ఇదేనని, ముఖ్యంగా ఉల్లి, బొప్పాయి, చీనీ, ఉద్యాన పంటల తోటల వంటి పంటల్లో డ్రిప్ సాగు పద్ధతులు రైతులకు మంచి ఆదాయం అందిస్తున్నాయని తెలిపారు. వర్షపాతం అనిశ్చిత పరిస్థితుల్లో డ్రిప్ వ్యవసాయం రైతులకు రక్షణగా నిలుస్తుందని అన్నారు.
సాయిల్ హెల్త్ కార్డులు, వాతావరణ సూచనలు, మొబైల్ యాప్స్, డ్రోన్ స్ప్రేయింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వ్యవసాయంతో అనుసంధానించడం వల్ల ఖర్చులు తగ్గి, సమయానికి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు పడుతుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల విధి విధానాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీ పరికరాలు, పంటల ఇన్సూరెన్స్, మార్కెట్ లింకేజింగ్ వంటి అంశాలను రైతులకు వివరించి, వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు సూచనలు తెలియజేశారు.జిల్లాలో ఏ పంట వేసినా శాస్త్రీయ పద్ధతులే పాటించాలని, సహజ వనరులను సంరక్షించే విధంగా వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రీ, తహశీల్దార్ శేషఫణి పాల్గొన్నారు.


సీఎం వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న కలెక్టర్ సిరి

# రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలి

**టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 3:**
రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి, బసలదొడ్డి, హనుమాపురం, పెద్దకడబూరు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల నందు మండల వ్యవసాయ అధికారి సుచరిత ఆధ్వర్యంలో రైతన్న కోసం కార్యక్రమం సమావేశాలు జరిగాయి. పెద్దకడబూరులోని రైతు సేవా కేంద్రం నందు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, బసలదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు, వైసీపీ నాయకులు శివరాం, జాలవాడి గ్రామ రైతు సేవా కేంద్రంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న హాజరయ్యారు. రైతులందరూ ఒకటే పంట కాకుండా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే అధిక ప్రయోజనం లభిస్తుందన్నారు. పురుగు మందులు ఎక్కువ వాడకుండా వ్యవసాయ రంగంలో టెక్నాలజీ, డ్రోన్లు, స్పింకర్లు వాడాలన్నారు. ప్రభుత్వం పంటలకు మద్దతు ధర అందిస్తుందని, బ్యాంకులు, సొసైటీల ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగుతోపాటు పాడి పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ఉద్యానవన శాఖ హెచ్ఓ అపర్ణ, పశువైద్యాధికారి వికాస్ తేజ, జాలవాడి టీడీపీ నాయకులు వీరేష్, రామకృష్ణ, తాయన్న, రాముడు, హనుమాపురం రాజశేఖర్, ఉసేని, వీఏఏలు రాఘవేంద్ర, సోని, లోక పావని, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ హనుమంతు, డీలర్లు ఆశన్న, ఇమ్మానుయేలు, హనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల నరసన్న, టిఎన్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


పెద్దకడబూరులో మాట్లాడుతున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి


హనుమాపురంలో జరిగిన గ్రామసభకు హాజరైన టీడీపీ నేత బీపీ ఈరన్న




బసలదొడ్డిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో సుచరిత.జాలవాడిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వీఏఏ లోక పావని


అంగన్వాడీ కార్యకర్త గైర్హాజరుతో ఆలనా పాలనకు దూరమైన చిన్నారులు

# అంగన్వాడీ కార్యకర్త విధులకు డుమ్మా ..

**పట్టించుకోని ఐసీడీఎస్ అధికారులు..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 3 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త గత 13 రోజులుగా విధులకు డుమ్మా కొట్టింది. దీంతో అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పే వారు కరువయ్యారు. ఇక్కడ పని చేస్తున్న ఆయా మాత్రం అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వస్తువుల అందజేసి ఇంటికి పంపుతున్నారు. ఇక్కడ పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త మాత్రం విధులకు అరకొరగా హాజరు అవుతుండడంతో గ్రామస్థులు సైతం పెదవి విరుస్తున్నారు. అంగన్వాడీ కార్యకర్త విధులకు డుమ్మా కొట్టడడంపై ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారిని వివరణ కోరగా ఆరోగ్యం బాగాలేదని లెటర్ పెట్టడంతో నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇచ్చామని చెప్పడం గమనార్హం.



# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన గౌతమ్ అదాని

**అమరావతి, డిసెంబర్ 3 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అదాని గ్రూపు చేపట్టిన మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు, రానున్న రోజుల్లో పెట్టబోయే పెట్టుబడులపై ఈ సమావేశంలో చర్చించారు.

# రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరేలా పంటలపై సలహాలు

**కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 3:**
ఎమ్మిగనూరు మండలం పరధి లోబనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .సిరి కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి కేంద్రం చేపడుతున్న పరిశోధనలు, రైతుల కోసం అమలు చేస్తున్న సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శనల ఫలితాలు మరియు జిల్లా వ్యవసాయ అభివృద్ధికి కేవీకే చేస్తున్న కృషిని వివరిస్తూ సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు. కలెక్టర్ శాస్త్రవేత్తలతో చర్చించి, పంటలలో కొత్త సాంకేతికతలు, వాతావరణ మార్పులు%-%పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పోషక నిర్వహణ, పురుగుల సమగ్ర నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై జిల్లాకు అనువైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే దిశగా సూచనలు చేశారు. రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా ప్రాంగణ ప్రదర్శనలు, ఫీల్డ్ విజిట్లు, డిజిటల్ ఎక్స్టెన్షన్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. జిల్లాలో వ్యవసాయ%-%తోటల రంగ సామర్థ్యాన్ని పెంచడానికి కేవీకే, వ్యవసాయ శాఖ, తోటల శాఖ మరియు మైదాన స్థాయి అధికారులతో సమన్వయం బలపరచాలని వెల్లడించారు. కేవీకే తీసుకుంటున్న నవీన కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత ప్రభావవంతమైన సాంకేతిక సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ మొహమ్మద్ ఖాద్రి ,ఎమ్మిగనూరు ఏ ఓ శివశంకర్ , ఉద్యానవన శాఖ అధికారి బి. వాణి, మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .సిరికి స్వాగతం పలికిన దృశ్యం


తోటలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .సిరి

# వలంటీర్ల ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**ఎంఈఓ మల్లికార్జున ..**

**రామకుప్పం,డిసెంబర్ 3:**
మండలంలో వాలంటీర్ల ఉపాధ్యాయులు పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ మల్లికార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు కొంగనపల్లి, 89 పెద్దూరు, బగళనత్తం, మండల కేంద్రంలోని ఉర్దూ, గణితం, బయాలజీ, ఉర్దూ విద్యాబోధనకు వాలంటీ ఉపాధ్యాయుల అభ్యర్థులు ఈనెల 5వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం లోపు ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. విద్యా అర్హత డిగ్రీ, బీఈడీ కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వైయస్ జగన్‌ని కలిసిన కౌతాళం మండల వైకాపా నాయకులు

**కౌతాళం, డిసెంబర్ 3:**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని నివాసంలో పలువురు కౌతాళం వైకాపా నేతలు కలిశారు. కౌతాళం ఎంపీపీ బుజ్జి స్వామి, కౌతాళం హైస్కూల్ మాజీ చైర్మన్ వద్దే రామ్ సమ్మద్ , షేక్ హుస్సేన్, వార్డ్ సభ్యుడు రామ్‌లింగ, వద్దే హుసేని , చక్కెర శ్రీరామ్, హుస్సేన్ బంటు కుంట గోపాల్ రెడ్డి, సులేకేరి సర్పంచ్ ఆది గౌడ తదితరులు కలిశారు ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డిసమక్షంలో వీరంతా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. 2029 ఎన్నికల్లో మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వారు హామీ ఇచ్చారు. వైయస్ జగ న్మోహన్ రెడ్డిని కలిసేందుకు అవకాశం ఇచ్చినందుకు మాజీ టీటీడీ చైర్మన్ సీతారామరెడ్డి మరియు మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, వై ధరణి రెడ్డి వై ప్రదీప్ రెడ్డి ,కౌతాళం మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి , ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.


జగన్‌ను కలిసిన కౌతాళం ఎంపీపీ బుజ్జి స్వామి, కౌతాళం హైస్కూల్ మాజీ చైర్మన్ వద్దే రామ్, సమ్మద్, షేక్ హుస్సేన్


తాడేపల్లిలో జగన్‌ను కలిసిన చక్కెర శ్రీరామ్, వడ్డీ ఉసేని, సులేకేరి సర్పంచ్ అదిగౌడ, గోపాల్ రెడ్డి

# జర్నలిస్టుల మహా ధర్నా గ్రాండ్ సక్సెస్

**హైదరాబాద్, డిసెంబర్ 3:**
పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ. .. మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(%ఖఔజీ%)ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఏంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్ పాల్గొన్నారు.


మండలం స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## మండల స్థాయి క్రీడా పోటీలు

**ఎల్ఎన్ పేట,డిసెంబర్ 3:**
మండలంలోని లక్ష్మీ నర్సు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం లో బుధవారం మండలస్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించారు.మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత ,ప్రాథమికోన్నత, కెజీబీవీ పాఠశాలలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నగా, వాలీబాల్, కబడ్డీ , కోకో, బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సీనియర్ వాలీబాల్ విభాగంలో విన్నర్ గా రావిచంద్రి, రన్నర్ గా ఎల్ ఎన్ పేట, జూనియర్ వాలీబాల్ విభాగంలో విన్నర్ గా కరకవలస, రన్నర్ గా రావిచంద్రి సీనియర్ కబడ్డీ విభాగంలో విన్నర్ గా ఎల్ ఎన్ పేట, రన్నర్ గా కరకవలస, జూనియర్ కబడ్డీ విభాగంలో విన్నర్ గా కరకవలస రన్నర్ గా కొమ్ము వలస, సీనియర్ కోకో విభాగంలో విన్నర్ ఎల్ ఎన్ పేట,రన్నర్ గా కొమ్ము వలస, జూనియర్ కోకో విభాగంలో విన్నర్ ఎల్ ఎన్ పేట, రన్నర్ గా రావిచంద్రి సీనియర్ బ్యాడ్మింటన్ విన్నర్ గా ఎల్ ఎన్ పేట రన్నర్ గా రావిచంద్రి పాఠశాలలు క్రీడా కారులు విజేతలు గా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ చంద్రమౌళి,స్థానిక పాఠశాల హెచ్ఎం యడ్ల.సింహాచలం, పిఎసిఎస్ చైర్మన్ తాగాను మన్మధరావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఐ కృష్ణారావు, తెలుగు దేశం నాయకులు అంపిలి.పోలినాయుడు,జనసేన నాయకులు నగేష్ , సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.


మిశ్రోకు సన్మానం చేస్తున్న దృశ్యం

## డాక్టర్ ఎం.కె. మిశ్రోకు సన్మానం

**ఎల్ఎన్ పేట , డిసెంబర్ 3:**
లక్ష్మీ నర్సు పేట భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దివ్యాంగుల ఉద్యోగులు సంఘ రాష్ట్ర నాయకులు, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్.డా.ఎం.కె.మిశ్రో ను సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి మాట్లాడుతూ దివ్యాంగు పిల్లలను భవిత కేంద్రం నకు పంపించాలని,దివ్యాంగు పిల్లలను చులకన గా చూడరాదని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీ నర్సు పేట మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామారావు,టి.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## లైంగిక దాడుల నివారణపై అవగాహన ర్యాలీ

**హిరమండలం, డిసెంబర్ 3:**
హిరమండలం ఎంపిడిఓ కార్యాలయంలో 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక దాడుల నివారణ పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రిమ్స్ ఆసుపత్రి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పిల్లల పై లైంగిక దాడులు చట్ట రీత్యా నేరమని తెలిపారు.పిల్లలపై దాడుల నివారణ కు తీసుకోవలిసిన జాగ్రత్తలు,తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లలు రక్షణ పై చర్యలు తీసుకోవడానికి 1098,పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు,గ్రామం సచివాలయ మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ స్థాపనకు స్థల పరిశీలన

**రామకుప్పం, డిసెంబర్ 3:**
మండలంలోని బందార్లపల్లి పంచాయతీ కృష్ణా నగర్ గ్రామం వద్ద మానస సరోవర్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఓటమి నేతలు యూనివర్సిటీ బృందం స్థల పరిశీలన చేశారు. బుధవారం గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించి మధ్యప్రదేశ్ భూపాల్ యూనివర్సిటీ స్థాపన నిర్మాణానికి 2 వందల ఎకరాలు అవసరం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నేతలు మునిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మంజునాథ్, యూనివర్సిటీ బృందం పాల్గొన్నారు


స్థల పరిశీలన చేస్తున్న యూనివర్సిటీ బృందం, నేతలు

# నీట మునిగిన వరి పొలాలు

### 35 ఏళ్లలో ఎప్పుడూ ఇంత నష్టం చూడలేదన్న రైతులు..

**అట్లూరు, డిసెంబర్ 3:**
అట్లూరు మండలంలో తుపాన్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అక్కడక్కడా వరి పొలాలు నీటిలో మునిగి పోయాయి. మండలంలోని కొండూరు, తదితర పలు గ్రామాల్లో వరి పంట నీటి పాలైంది. మరి కొద్ది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి చేలు నేలకొరిగాయి. మండలంలోని సుమారు 100 ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఇంకా రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున మరింత నష్టం పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంటకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటి నుంచి వరుస తుఫాన్లు వెంటాడుతుండడంతో రైతులు తేరుకోలేని పరిస్థితి నెలకొంది.చేతికి అందివచ్చిన వరి పంట తుఫాను కారణంగా నేలకొరిగి నీట మునగడంతో రైతు విలవిలలాడుతున్నాడు. మండలంలో ఈదురు గాలులతో కూడినవర్షాలకు చాలా చోట్ల వరి పంట నేలకొరిగింది. కొన్నిచోట్ల


నీట మునిగిన వరిని చూపిస్తున్న రైతు


నీట మునిగిన వరిని చూపిస్తున్న రైతు

పూతదశలో ఉండగా, మరి కొన్నిచోట్ల కోత దశకు చేరుకున్న తరుణంలో పంట
పూర్తి స్థాయిలో దెబ్బతిందని రైతులు కన్నీరు మున్నేరు అవుతున్నారు. ముఖ్యంగా కొండూరు గ్రామంలో సుమారు 14 ఎకరాల వరకు వరి పంటకు నష్టం వాటిల్లినట్లు నల్లకుంట నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి.గోపాల్ రెడ్డి, ప్రభలవీడు గురయ్య, ప్రబలవీడు సుబ్బమ్మ, తబలవీడు శీను, బోవిల్ల.పిచ్చిరెడ్డి, చిన్న గోపాలయ్య, కుడమల చిన్నపరెడ్డి తదితరులు వాపోతున్నారు. వరి నీటి పాలైందని అన్నదాతలు వాపోయారు. పంట పొలాల్లో, వరి కోసే పరిస్థితి లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం నీటి పాలవటంతో ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు.

***గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి రాలేదు***
***నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి గోపాల్ రెడ్డి***

వర్షం కురిసిన మరుసటి రోజు ఉదయం పొలాలకు వెళ్లి చూసిన రైతుల గుండె చెరువైంది. రూ. లక్షలు పెట్టుబడి పెట్టి పండిస్తే ఏం మిగలలేదని వాపోతున్నారు. అప్పుతెచ్చి మరీ పెట్టుబడులు పెడితే ఆశలు అడి ఆశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో పంట నష్టం జరగలేదని అన్నదాతలు తెలిపారు. పంట పొలాల్లోని వరి నేలకొరిగి రైతులను కోలుకోకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రేషన్ దుకాణాలపై కొరవడిన పర్యవేక్షణ

### పత్తాలేని అధికారులు.. డీలర్ల ఇష్టారాజ్యం.. సక్రమంగా అందని సరుకులు ..

**దువ్వూరు, నవంబర్ 3 :**
దువ్వూరు మండల పరిధిలో 37 రేషన్ దుకాణాలు ఉన్నాయి. కానీ ఎక్కడ కూడా ఇవి రేషన్ దుకాణాలంటూ బోర్డులు లేవు. కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని ఆదేశాలు జారి చేసినప్పటికి దువ్వూరు మండలంలో డీలర్లు రెండు మూడు రోజులు పంపిణీ చేసి చేతులెత్తేస్తున్నారని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమని ఎవరైన అడిగితే మా దగ్గర ఉన్న స్టాకు మాత్రమే పంపిణీ చేశామని, సరుకులు అయిపోయాయి అంటూ సమాధానం చెబుతున్నారు . కొంతమంది డీలర్లు అయితే రెండు కిలోలు నుంచి మూడు కిలోల డబ్బాలు పెట్టి తూకం వేస్తున్నారు. ఈ విషయాలపై ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదంటూ వారు వాపోతున్నారు. ఇందుకు కారణం వీటి పైన అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని వారు ఆరోపిస్తున్నారు.రేషన్ డీలర్లకు అధికార పార్టీ నాయకుల అండ దండలు ఉండటంతో మండలంలో రేషన్ డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. మమ్మల్ని ఎవరు తనిఖీ చేసేది అంటూ ప్రజల ఫిర్యాదుల సైతం



లెక్కచేయడం లేదు. కొంతమంది డీలర్లు లబ్ధిదారుల వద్దనే బియ్యాన్ని కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా దువ్వూరు మండలంలో రేషన్ డీలర్లు రేషన్ మాఫియాతో చేతులు కలిపి రేషన్ బియ్యం నల్లబజారుకు తరలిస్తున్నా, అధికారులు దాడులు శూన్యం. ఇప్పటికైనా రేషన్ మాఫియా, రేషన్ డీలర్ల ఆగడాలను అరికట్టాలని దువ్వూరు మండల ప్రజలు కోరుతున్నారు.

# నేషనల్ జంబోరిలో పాల్గొన్న మేకవారి పల్లె టీచర్ దేవదత్తం

**బద్వేల్, డిసెంబర్ 3:**
ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ జంబోరిలో బి. కోడూరు మండలం మేకవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న స్కౌట్ మాస్టర్ ఏ.డి.దేవదత్తం పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రామక్రిష్ణ తెలియ చేశారు. ఈ సందర్భంగా దేవదత్తం మాట్లాడుతూ వీలును బట్టి ఎప్పుడో ఐదు లేదా ఆరు సంవత్సరాల కు ఒక సారి నిర్వహించే నేషనల్ జంబోరిని ఈ సంవత్సరం ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సమావేశానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఆనంద్ బెన్ పటేల్ మరియు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ యోగి ఆదిత్యనాద్ హాజరవ్వగా ముగింపు సమావేశానికి మన దేశ రాష్ట్రపతి వర్యులు శ్రీమతి ద్రౌపది ముర్ము ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్య నాథ్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవ్వడము నేషనల్ జంబోరి యొక్క గొప్ప తనం తెలియ చేస్తుందని అన్నారు.
దేశంలో ని వివిధ రాష్ట్రాల నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్, స్కౌట్ మాస్టర్ లు,







గైడ్ కెప్టెన్ లు వందల సంఖ్యలో పాల్గొనగా, దాదాపు ఒక లక్ష యాభైవేల మంది హాజరై ఉంటారు. మన కడప జిల్లా నుండి 60 మంది హాజరయ్యారు అన్నారు. వివిధ రాష్ట్రాల చరిత్ర , సంస్కృతి సంప్రదాయాలు తెలిచేసేవిదందా వారికి కేటాయించిన టెంట్ల దగ్గర గార్జట్లు ఏర్పాటు చేసుకున్నారు, అదేవిధంగా నృత్యాల ప్రదర్శన, వివిధ వేషధారణలు కన్నుల విందు చేశాయి. మన జిల్లా నుండి ఏడుకొండల వారు శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సిద్ధయ్య స్వామి వేశ దారణలు ఆకట్టుకున్నాయి.
వివిధ రాష్ట్రాల ప్రత్యేక వంటకాల స్టాళ్ళు, వైమానిక దళం స్టాళ్ళ, మిలిటరి దళాలు వినియోగించే ఆయుధాల ప్రదర్శణ, పోలిసు వ్యవస్థ వినియోగించే ఆయుధాల ప్రదర్శణ విద్యార్థులకు ఎంతగానో అబ్బుర పరిచాయి , ఎంతో విజ్ఞానాన్ని వినోదాన్ని అందించాయి.విద్యార్థులు వివిధ అడ్వెంచర్స్ లో పాల్గొని ప్రోత్సాహ బహుమతులు పొందారు.
భయంకరమైన చలిలొ ఉదయం 5 గంటలకే నిద్ర లేచి ఎక్సర్ సైజ్ చేయడం, స్నానం చేయడం స్కౌట్ అండ్ గైడ్ ప్రార్థన, జెండా ఆవిష్కరణ కు పాల్గోనడం విద్యార్థులలో క్రమశిక్షణ, నిబద్ధత అలవరచాయని అన్నారు.ఈ లాంటి గొప్ప క్యాంపులో పాల్గొనే అవకాశం కల్పించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు స్కౌట్ అండ్ గైడ్స్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ వున్నామని అన్నారు.

# ఏకాగ్రా ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్

**హైదరాబాద్, డిసెంబర్ 3:**
ఈనెల 20-21 తేదీలలో ఏకాగ్రా ఇంటర్ నేషనల్ ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హాలులో ప్రారంభం కానుంది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో. ఏకాగ్రా ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్, సీనియర్ పాత్రికేయుడు, ఫిల్మ్ మేకర్, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహమ్మద్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి టోర్నమెంట్ జరుగుతోందని, భారీ మొత్తాన్ని 22 లక్షల 22 వేల 222 రూపాయలను ప్రైజ్ మనీగా విజేతలకు ఇవ్వ నున్నట్టు చెప్పారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనడానికి 5 వేల రూపాయలు ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్టు చెప్పారు. ఇంటర్నేషనల్ మాస్టర్ లకు, గ్రాండ్ మాస్టర్లకు, వుమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్లకు, ఉమెన్ గ్రాండ్ మాస్టార్లకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని కూడా ఆయన చెప్పారు. క్రీడాకారులు 5 వేల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చివరితేదీ డిసెంబర్ 15. అపరాధ రుసుము వెయ్యి రాపాయలు కలిపి 6 వేల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి డిసెంబర్ 18 వ తేదీ చివరి తేది. కాగా క్రీడాకారులు ఆన్ లైన్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మా వెబ్సైట్ www.EKAGRA CHESS ACADEMY. COM లో లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని షరీఫ్ మహ్మద్ అన్నారు మరిన్ని వివరాలకు 91 7981358105, 91 626 464 64 22, o91 7842843999 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ ను ప్రైమ్ 9 %ఎం% తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నెదర్లాండ్ కు చెందిన టివల్ కోవు సెరిజ్, రష్యాకు చెందిన సవ్ చెంకో బోరిస్, బల్గేరియాకు చెందిన పెట్రోవ్ మరియన్, భారత్ కు చెందిన రాయ్ చౌదరి సప్తర్షిలాంటి గ్రాండ్ మాస్టార్లు ఈ టోర్న మెంట్లో పాల్గొంటారు అని ఆయన తెలిపారు. చదరంగంలో విశ్వ విజేతలను అందించడమే ఏకాగ్రా చెస్ అకాడమీ లక్ష్యమని.. యువతను ప్రోత్సహించడానికి 2020లో ఏకాగ్రా చెస్ అకాడమీ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు వేలాదిమంది క్రీడా కారులకు శిక్షణ ఇచ్చినట్టు టోర్నమెంట్ డైరెక్టర్ గిరీష్ రెడ్డి చెప్పారు.


ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో, ఏపీవోలు

## ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు గుర్తించండి

*మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి..*

**దువ్వూరు, డిసెంబర్ 3:**
ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు గుర్తించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి అన్నారు. దువ్వూరు ఎంపీడీవో సభాభవనంలో ఉపాధి హామీ సిబ్బందితో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ప్రతి కూలీకి ఈకేవైసీ పూర్తి చేయించాలని , ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు చేసేందుకు పనులను గుర్తించాలని సూచించారు, పరిసరాల పరిశుభ్రత కోసం ఇంటి వద్ద స్థలం ఉన్నవారికి సోక్ పిట్, కంపోస్ట్ పిట్ గుర్తింపు చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. అయితే కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలను తమ ఇంటి వద్దకు వచ్చి ఈ కేవైసీ చేపించుకోవాలి లేకుంటే తమ జాబ్ కార్డు రద్దయితాదంటూ కూలీలకు హుకుం జారీ చేయటం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసి ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,సివోలు పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

## ఏబిఆర్ఎస్‌లో పలువురికి పదవులు

*ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి..*

**దువ్వూరు, నవంబర్ 3:**
అఖిల భారత రాష్ట్ర సంఘంలో పలువురిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం కాజీపేట మండలంలో పలువురిని నియమించి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర మీడియా విభాగం అధ్యక్షులుగా గుంటూరు జిల్లా తాడేపల్లి కు చెందిన కుర్రే రాజేంద్ర రెడ్డి , బద్వేల్ మండలానికి చెందిన నాగేళ్ల వెంకటసుబ్బారెడ్డిని ఏబిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా , కాజీపేట టౌన్ కాజీపేట మండలానికి చెందిన మంచాల రాజశేఖర్ రెడ్డిని అఖిల భారత రెడ్డి సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులుగా, కడప టౌన్ కు చెందిన నాగేళ్ల రామ సుబ్బారెడ్డిని వైయస్సార్ కడప జిల్లా గౌరవ సలహాదారులుగా నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. వీరు రెండేళ్ల వరకు పదవిలో కొనసాగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు రాజేష్ కుమార్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెత్తాచెదారిన్ని చూపిస్తున్న సిపిఐ నాయకులు

## పందులతో నివాసం.. దోమలతో సంగీతం..

*రూ.130 కోట్లు ఎటోపాయె .. దళితులకు అందకపాయె.. దళితులపై వివక్ష..*

**బద్వేల్, డిసెంబర్ 3:**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని రూపురంపేట గ్రామంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు పర్యటించారు. సిపిఐ బృందం దృష్టికి అనేక సమస్యలు అక్కడ స్థానికులు తీసుకువచ్చారు. ప్రధానంగా అక్కడ ప్రజలు చెబుతున్నటువంటిది ఏంటి అంటే 130 కోట్లు నిధులు తెచ్చి బద్వేలు పట్టణాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నాం అని చెప్పి గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు. నూట ముప్పై కోట్ల నిధులకు తాము అనర్హులమా అని ప్రశ్నిస్తున్నారు. 130 కోట్ల నిధులు అగ్రవర్ణ నాయకులు విద్యాసంస్థ అధినేతలకు వెంచర్లేసినా బడా భూస్వాములు కేటాయించిన సందర్భం కనబడుతుంది. కోట్ల నిధులలో పేదలు బడుగు బలహీన వర్గాలు ఉంటే సీసీ రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడం లేదన్నారు. పందుల మధ్య దోమల మధ్య నివాసం చేయాలని వాపోయారు. గత ప్రభుత్వం నేడున్న ప్రభుత్వం ఏదైనా సరే పేదలను వివక్షకు గురిచేయడం పేదల కాలనీలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ అగ్రవర్ణాల రోడ్డు మీదకి వాళ్ల ప్లాట్ల దగ్గరికి వాళ్ళ వెంచర్లకు సిమెంటు రోడ్లు వేయడం తప్ప పేదల కాలనీలోకి ఏ ఒక్క రోజైనా వెళ్లిన సందర్భంగా ఉందాఅని ప్రశ్నించారు. ఇప్పటికైనా కమిషనర్ పద్ధతి మార్చుకోవాలని, పేద బడుగు బలహీన వర్గాల కాలనీల్లో పర్యటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు పి వెంకటరమణ జివిల్ నరసింహ మరియు రూపురం పేట కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ఏర్పాటుకు కృషి

*ఏఎంసీ చైర్మన్ రాజు ..*

**రామకుప్పం, డిసెంబర్ 3:**
మండలంలో రైతు సంఘాలుగా ఏర్పాటు చేసేందుకు ఏపీఎం, వెలుగు సీసీలు, ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘ మిత్రులు పరస్పర సహకారంతో కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ రాజు పేర్కొన్నారు. బుధవారం మండల సమావేశ భవనంలో వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ప్రతి గ్రామంలోనూ ఒక వారంలోపు రైతు సంఘాలుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతుల ఆర్థికంగా ఎదగాలంటే కుటుంబ ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాటి ప్రయోజనాలు రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆంజనేయ రెడ్డి, రాష్ట్ర నేత పత్రా నారాయణ, కామరాజు నాయక్, నరసింహులు, రెస్కో, ఏఎంసీ డైరెక్టర్లు విజయ్ కుమార్, సతీష్,పవన్ కుమార్, మునీంద్ర నాయక్, నేతలు మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రఘు, వెంకటేష్, శంకరాచలం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ రాజు



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

## 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ


**రొళ్ల, డిసెంబర్ 3 :**
మండలంలోని రైతులకు 80 శాతం రాయితీతో కూడిన ఉలవలను బుధవారం రైతులకు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని యం.రాయపురం గ్రామంలో వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం ఆధ్వర్యంలో రైతు సేవాకేంద్రంలో స్థానిక నాయుకులు మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,సింగల్ విండో డైరెక్టర్ భరత్,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజునాథ్ మారుతీ ప్రసాద్ పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప రామకృష్ణప్ప చేతులు మీదుగా ఉలవలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రొళ్ల మండలానికి 256 క్వింటాళ్ళు ఉలవలు వచ్చినాయిని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఉలవలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.10 కేజీల బస్తా పూర్తి ధర 560 రూపాయలు కాగా 80 శాతం రాయితీతో 448 రూపాయలు పోను రైతు వాటా 20 శాతంతో 112 రూపాయలు చెల్లించాలన్నారు ఉలవలు పంట పప్పు ధాన్యాలకి సంబధించింది కావడంతో విత్తడం ద్వారా నేలలో నత్రజని శాతం పెరుగుతుందన్నారు.అదేవిధంగా నేలల్లో ఉండే వివిధ రకాల పోషకాలు మొక్కకు లభించి నేల సారం పెరుగుతుందని తెలిపారు. అవసరమైన రైతులు మాత్రమే ఈ ఉలవలను తీసుకొని పంట వేసి ఈ రబీ సీజన్ లో కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని కోరారు.అవసరమైన రైతులు మాత్రమే తీసుకొని పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాలని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదేవిదంగా రైతన్నా మీ కోసం చివరి రోజు ఇంటింటికి రైతులకు కరపత్రాలు పంపిణి చేశారు..



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం

## రైతన్న మీకోసం అవగాహన సదస్సులు

**రొళ్ల, డిసెంబర్ 3 :**
మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ రైతు సేవ కేంద్రాలలో బుధవారం రైతన్న మీకోసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పెట్టిన పంచ సూత్రాలను రైతులు పాటించాలని అదేవిధంగా ప్రతి ఒక్క రైతు సేవా కేంద్రంలో రబీ 2025-26, ఖరీఫ్ 2026 రబీ 2026-27 కి సంబంధించిన వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేయుట గురించి రైతులతో అవగాహన సదస్సు నిర్వహించి మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ చూపాలని నీటి ఆధారిత పంటలను సాగు చేయాలని ఆరుతడి పంటలను సాగు చేయాలని పంట మార్పిడి చేసుకోవాలని. డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాల గురించి అవగాహన నిర్వహించి రబీ 2025 సీజన్ లో బోరు బావులు నీటి ఆధారం కలిగిన రైతుల కోసం సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులు తమ రైతుసేవ కేంద్రాలలో రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించి రైతులకు చెందిన ఆధార్ కార్డును వన్ బి బ్యాంక్ ఖాతా పాస్ బుక్ ను నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తన వేరుశెనగ క్వింటల్ ధర 9200 రూపాయలు అందులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ 3680 రూపాయలు రాయితీ ప్రభుత్వం చెల్లిస్తుంది రైతు వాటా 5520 రూపాయలు చెల్లించి పొందాలన్నారు. ఒక్క ప్యాకెట్ 30 కేజీల నిరసనగా బస్తా కు 1656 రూపాయలు చెల్లించి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,సింగల్ విండో డైరెక్టర్ భరత్,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజునాథ్ మారుతీ ప్రసాద్ పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప రామకృష్ణప్ప రైతు సేవ కేంద్రం అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు లక్ష్మణ దాస్ స్వామి.
పూలతో అలంకరణ చేసిన అర్చకులు రవి స్వామి

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**. అమరాపురం, డిసెంబర్ 3:**
అమరాపురం భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బుధవారం తెల్లవారుజామున శ్రీ హనుమంతునికి హోమం,అభిషేకం,, ప్రాకారోత్సవం, కుంకుమార్చన, పంచామృత అభిషేకం వివిధ రకాల పూజలు అర్చకులు రవి స్వామి నిర్వహించారు. శ్రీ హనుమంతునికి తమలపాకు తో అలంకరణ, కార్యనిర్వహకులు బావాజీ లక్ష్మణ దాస్ మరియు బంధుమిత్రులు పూజల్లో పాల్గొన్నారు.. శ్రీ హనుమంతునికి పూలతో అలంకరణ చేశారు . భక్తులు అధిక సంఖ్యలో శ్రీ హనుమంతుని ఉయ్యాల సేవ ఉత్సవంలో భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





హనుమంతునికి హోమం పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం

**అగళి, డిసెంబర్ 3 :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం అగళి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ ఇతర అనుబంధ శాఖల అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత రబీ, ఖరీఫ్ సీజన్ లకి సంబంధించి రైతుల దగ్గర నుంచి వారు పండించే పంటలు వారి సలహాలు సూచనలు తీసుకొని ప్రస్తుత రబీ, రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రైతులు ఏ పంటలకి అయితే డిమాండ్ ఉంటుందో ఆ పంటల సాగు లో ఉండే ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని,ముఖ్యంగా మన మండలంలో మల్బరికి అవకాశం ఉంది కావున అవకాశం ఉన్న రైతులు మల్బరి వేసుకుంటే రేట్లు కూడా అధికంగా ఉన్నాయి కాబట్టి అధిక లబ్ది పొందే అవకాశం ఉందని అలాగే ఉద్యానవన పంటలు, చిరుధాన్యాల సాగును,



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ రవికుమార్



రైతన్న మీకోసం కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు అధికారులు

పాడి పరిశ్రమను కూడా ప్రోత్సహించాలని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న , వ్యవసాయ,ఉద్యానవన ,పట్టు,పాడి పరిశ్రమ శాఖలలో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలు గురించి వివరిస్తూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు చెప్పిన పంచసూత్రాలు అయినా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాల గురించి రైతులకు చాలా వివరంగా తెలియజేయడం జరిగింది.ఈ పంచసూత్రాలు పాటిస్తూ,ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలు ప్రోత్సాహకాలు పొందడం ద్వారా అలాగే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకుని నాణ్యమైన అధిక దిగుబడి సాధించి అధిక లాభం పొందే అవకాశం ఉందని రైతులకు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో ఉలవలు పంపిణీ

**అగళి, డిసెంబర్ 3 :**
మండలంలోని రైతులకు 80 శాతం రాయితీతో బుధవారం రైతులకు ఉలవలను పంపిణీ చేశారు.బుధవారం మండల పరిధిలోని హెచ్చి హళ్లి, ఇనగలూరు, నరసంబూది, ఆర్జిపల్లి,కోడిపల్లి రైతు సేవా కేంద్రాలలో నియోజకవర్గ కల్చరల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,మాజీ ఎంపీపీ నరసింహప్ప, సర్పంచ్ సన్నమ్మ రంగయ్య, కోడిపల్లిరమేష్,బిసి సెల్ నాయకులు నందకుమార్, చేతులు మీదుగా ఉలవలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఆయా పంచాయతీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



కోడిపల్లిలో ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం





హెచ్చిహళ్ళి రైతుసేవా కేంద్రంలో ఉలవలు పంపిణీ చేస్తున్న నాయకులు. ఆర్జిపల్లిలో ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు కృషి .. ఎంఈఓ లు కృష్ణమూర్తి రాజు.. సిఎస్ నాయుడు ..

**అగళి,డిసెంబర్ 3 :**
ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో దివ్యాంగులకు ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు అటు కుటుంబ సభ్యులు ఇటు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారులు కృష్ణమూర్తి రాజు,చంద్రశేఖర్ నాయుడు పేర్కొన్నారు.ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ఘనంగా ఏర్పాటు చేసారు. వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వికలాంగుడిలో ఏదో ఒక విధమైన విభిన్నమైన ప్రతిభ ఉంటుందన్నారు. ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.అంధుడైన లూయి బ్రెయిలీ ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా కృషి, పట్టుదలతో శ్రమించి అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలతో వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఎంతో ఉన్నత స్థాయిలో కూడా వికలాంగులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్థిరపడ్డారని,అలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని నిరుత్సాహానికి గురి కాకుండా ముందడుగు వేయాలన్నారు.వికలాంగుల కోసం ప్రత్యేక చట్టాలు కూడా అందుబాటులో



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు చంద్రశేఖర్ నాయుడు.

ఉన్నాయని అన్నారు.సాధారణ పిల్లల కంటే విభిన్న ప్రతిభావంతుల పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత ప్రత్యేక ఆదరాభిమానాలు ప్రదర్శించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భవిత కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు శిక్షణ ఇస్తూ అభివృద్ధికి కృషి చేస్తుండడం పట్ల అభినందించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి ఉపాధ్యాయ బృందం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్ ఖాన్,భవిత కేంద్రం శిక్షకులు తిప్పేస్వామి,పుష్పవతి, ఫిజియోథెరపీ డాక్టర్ రమేష్, హిందీ ఉపాధ్యాయులు షబ్బీర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఉమేష్, ఎమ్మార్సీ సిబ్బంది, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సీడబ్ల్యుసి తిప్పేస్వామి. ప్రతిభ కనబరిచిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాతకు పూలతో అలంకరణ
శ్రీ వాసవీ మాతకు దీపోత్సవం నిర్వహించిన దృశ్యం

## ఘనంగా శివ దీపోత్సవం

**అమరాపురం, డిసెంబర్ 3:**
అమరాపురంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం సాయంత్రం శివ దీపోత్సవ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మాతలు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శివ దీపాలను వెలిగించి శివుని కృపకు పార్థులైనారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కి అభిషేకం,కుంకుమార్చన, వివిధ పూలలతో అర్చకులు హరీష్ బట్టర్, నరేష్ బట్టర్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి , దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, మహిళా మాతలు పాల్గొన్నారు.



పూజకు హాజరైన ఆర్య వైశ్యులు

## బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ స్టేట్ డైరెక్టర్‌గా ఆనంద్ కృష్ణ ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి ..

**రోళ్ల, డిసెంబర్ 3 :**
బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ (దాసరి విం?గ్) నూతనంగా నియుక్తులైన శ్రీ ఎం. ఆనంద్ కృష్ణ స్టేట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.సొసైటీ చైర్మన్ శ్రీ వెంకట రత్నం బీసీ వెల్ఫేర్ అధికారులు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో బీసీ దాసరి సమాజ అభివృద్ధి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆనంద్ కృష్ణ బీసీ దాసరి సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.జనసేన పార్టీ నుంచి రాష్ట్ర దాసరి సంక్షేమాభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన శ్రీ ఆనంద్ కృష్ణ ఈరోజు విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం బీసీ దాసరి సంక్షేమ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ నియామకం మడకశిర అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుంది ఈ ప్రాంతంలో బిసి దాసరి సంఘం సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయాలని భావిస్తున్నారు.



ప్రమాణ స్వీకారం చేసిన ఆనంద్ కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

## మెలవాయి పంచాయతీలో రైతన్న మీకోసం

### రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**రోళ్ల, డిసెంబర్ 3 :**
మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమలతిప్పేస్వామి ఆధ్వర్యంలో మెలవాయి పంచాయతీ లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మడకశిర అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ హరి బాబు, పాల్గొన్నారు.ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. సంభందించిన అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు, అనంతరం ప్రకృతి వ్యవసాయం గురించి రైతులు ఎలా చెయ్యాలి అనే దాని గురించి రైతులకు ఘనా జీవామృతం, ద్రవ జీవామృతం ఎలా చెయ్యాలి అనే దాని గురించి అవగాహన కల్పించారు.



## దాతల ఆర్థిక సహాయం

**రోళ్ల, డిసెంబర్ 3 :**
మడకశిర మండలం మైనగానిపల్లి గ్రామానికి చెందిన నాగమ్మ అనారోగ్యం తో మృతి చెందడంతో ఆమె కుమారుడు మంజునాథ్ కు వరప్రసాద్ వ్యక్తిగత సహాయంగా 3000 రూపాయలు,బలిజ సంఘం సభ్యులు ?2,000 మొత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్మెల్ మాజీ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఎ. గోపాల్ లక్ష్మీకాంతప్ప కిష్టప్ప చిత్తయ్య నాగేంద్రప్ప బి. గోపాల్ రంగధామరాజు మంజునాథ్ వరప్రసాద్ బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు



మృతురాలి కుమారునికి ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు


నగదు అందజేస్తున్న నూర్ బాషా దూదేకుల సంఘం సభ్యులు

# బాధితుడికి నగదు వితరణ

### నూర్ బాషా దూదేకుల సంఘం సభ్యులు

**తాడిపత్రి, డిసెంబర్ 3:**
నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన సాగర్ వైద్య ఖర్చుల నిమిత్తం నూర్ భాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు బుధవారం నగదు వితరణ గావించారు. ఈసందర్భంగా తాడిపత్రి నూర్ భాషా దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీరా మాట్లాడుతూ సజ్జలదిన్నె గ్రామంలో నివాసముంటూ, కడప నల్లబండలను అన్ లోడింగ్ చేసుకుంటూ జీవనం చేసే నిరుపేద కుటుంబానికి చెందిన వాడని, నల్లబండలు దింపుతూ అవి కాళ్ల పైన పడటంతో నడుముకు, కాళ్లకు పెద్ద గాయాలయి తగిలాయన్నారు. అనంతపురంలోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆపరేషన్ కు 1,30లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. నూర్ భాషా దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో, సంఘం సభ్యుల సహాయంతో 65, 500 రూపాయలను అనంతపురంకు వెళ్ళి సాగర్ ఆపరేషన్ కొరకు నగదును అందజేశామన్నారు. సాగర్ ఆపరేషన్ కొరకు ధన సహాయం చేసిన కులబాంధవులు నూర్ భాషా దూదేకుల సభ్యులందరికీ అనంత కరుణామయుడైన అల్లాహ్ రసూలుల్లాహ్ కరుణాకటాక్షములు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ దస్తగిరి, మహమ్మద్ అలీ, సంజప్ప, బాబయ్య, సిలార్ దస్తగిరి, మహబూబ్ సాహెబ్, కుల్లాయప్ప , నూర్ భాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వికలాంగుల దినోత్సవం

**యాడికి, డిసెంబర్ 3 :**
యాడికి మండలంలోని నెంబర్-4 ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వికలాంగుల మండల అధ్యక్షుడు కదిరప్ప ఆధ్వర్యంలో ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . నంబర్ - 4 పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కాశప్ప మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభావంతులు వారి వారికి ఇష్టమైన రంగాలలో ఇప్పుడు రాణిస్తూ, తమ కాళ్ళ పైన వారు నిలబడి తల్లిదండ్రులకు చేయూతనిస్తున్నారన్నారు. వికలాంగుల పిల్లల పేర్లను తప్పకుండా భవిత సెంటర్‌లో నమోదు చేయాలని చెప్పారు. పిల్లలకు ప్రభుత్వం ద్వారా తగిన అలవెన్సులు వస్తాయన్నారు.

యాడికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు మాట్లాడుతూ భవిత కేంద్రంలోని మానసిక వికలాంగుల పిల్లలకు వారి అవసరాలకు అనుగుణంగా సాధారణ విద్యార్థులు వారికి అవసరం ఉన్నప్పుడు సహాయం చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా పిల్లలతో కేకు కట్ చేయించి, అందరికీ బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశప్ప, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు, వికళాంగులఉపాధ్యాయులు


ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వికలాంగుల సంఘం నాయకులు కదిరప్ప నాయుడు

రంగస్వామి రెడ్డి,, ఇంతియాజ్ , నాగలక్ష్మి,, చంద్రశేఖర్, రవీంద్ర, శైలజకుమారి, వరలక్ష్మి, పద్మావతి, తల్లిదండ్రులు అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఫాదర్ విగ్రహం వద్ద వికలాంగుల దినోత్సవ సందర్భంగా వికలాంగుల మండల అధ్యక్షుడు కదిరప్ప నాయుడు. నరసింహులు బాబి. నాగేశ్వరి లింగమయ్య రాజు నాగరత్నమ్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు


యాడికి నంబర్- 4 పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో జరిగిన వికలాంగుల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎంఈఓ కాశప్ప . వికలాంగుల దినోత్సవ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేస్తున్న అధికారులు


బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఎన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

# ఘనంగా బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 3:**
పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షావలి ఆధ్వర్యంలో బాబు రాజేంద్రప్రసాద్ గారి141వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాబు రాజేంద్రప్రసాద్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రటరీ రామ్ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు ,భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి, భారత తొలి రాష్ట్ర పతి ,భారత రత్న బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు .వీరు రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తి. వీరి తల్లి కమలేశ్వరీ దేవి వీరికి ఎప్పుడు రామాయణ గాథ బోధిస్తూ ఉండేవారు. రాజేంద్రప్రసాద్ విద్యార్థి దశ లో తన అన్నతో కలిసి ఈడెన్ హిందూ హాస్టలలో వుండేటప్పుడు తన అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్ని నడిపారు. భారత దేశంలో మొదటిసారి ఏర్పడిన ఈ సంస్థ చంపారన్ ఉద్యమం ,సహాయ నిరాకరణ ఉద్యమం లో ముఖ్య పాత్ర పోషించిన నాయకులైన అనుగ్రహ నారాయణ్ సిన్హా ,కృష్ణ సింగ్ లను వెలుగులో కి తెచ్చింది. 1931లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం ,1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని నందుకు జైలు శిక్ష అనుభవించారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి,సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణరెడ్డి,దేవదాస్, లక్ష్మీ నారాయణరెడ్డి, గోవిందప్ప, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, శామ్యూల్, మద్దులేటి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**రొళ్ల, డిసెంబర్ 3 :**
మండలంలోని భవిత కేంద్రం నందు దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ విచ్చేశారు. మొదటగా మండల విద్యాశాఖ అధికారి మరియు హెడ్మాస్టర్లు ఆర్ డి టి ఓబులేష్ అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన పూజా కార్యక్రమం చేసి వేడుక ప్రారంభించారు .వేడుక ఉద్దేశించి శ్రీధర్ దివ్యాంగులకు తల్లిదండ్రులకు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం గురించి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1992లో డిసెంబర్ 3 తేదీ ని ప్రపంచ దివ్యాంగు ల దినోత్సవం గా అధికారికంగా ప్రకటనచేసారు. అని తెలియజేసి దివ్యాంగుల చట్టాలు హక్కులను తెలియజేసారు. వికలాంగుల పిల్లలను గౌరవించాలని వారిని కుంటి గుడ్డి మూగ అని ఎగతాళి చేయరాదని చెప్పాడు అడ్డ పేరు వద్దు అసలు పేరు ముద్దు అని నినాదాన్ని కూడా తెలియజేశారు. దివ్యాంగులకు ఉన్న రిజర్వేషన్ల గురించి వారికి ఉద్యోగ అవకాశాల గురించి ఆటల లో నైపుణ్యం ద్వారా కూడా ఉద్యోగాలు వచ్చిన వారి గురించి తెలియజేశారు. తల్లిదండ్రులకు పిల్లల విషయంలో జాగ్రత్తగా ప్రత్యేక ఉపాధ్యాయులు తెలిపే సూచనలు సలహాలు పాటించి దివ్యాంగుల పిల్లలకు మంచి విద్య ఇంకా ఆర్థిక సహాయం అలవెన్స్ రూపంలో పొందేలా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయులు కు ఆదేశించి తన ప్రసంగం ముగించారు. చివరగా పిల్లల కు బహుమతులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీరప్ప, లతా మేడం ఏటిఎల్ ఓబులేష్, జీవో చలపతి, ప్రత్యేక ఉపాధ్యాయులు శిరీష మరియు నరేష్, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# రైతులు పిలిస్తే పలికేలా అధికారులు అందుబాటులో ఉండాలి

## సనపలో రైతన్న మీ కోసం వర్ షాప్.. ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు, డిసెంబర్ 3:**
రైతులు పిలిస్తే పలికే విధంగా వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద వర్క్ షాప్ నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం గత ఏడాదిన్నరగా అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఇప్పటి వరకు ఎంత సాయం అందిదన్నది వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ ప్రాంతంలో రైతు పంటల సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఏ పంట వస్తే ఎంత లాభం వచ్చింది.. నష్టం జరిగితే


ఆత్మకూరు మండలం సనప గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎంత మేర ఉంది.. ఇలాంటి అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల చెప్పే అంశాలను బట్టి వచ్చే ఖరీఫ్, రబీ సీజన్లకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతు రాజుగా ఉండాలని.. ఎక్కడా నష్టపోకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే లక్ష్యమన్నారు. చీనీ పంటకు తెగుళ్లు వచ్చి.. తొలిగించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏదైనా వైరస్ ప్రారంభ సమయంలోనే అధికారులు, శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేస్తే ఇలా నష్టం జరిగే అవకాశం ఉండదన్నారు. గత ఏడాది టమోట పంట ఎక్కువ మంది రైతులు సాగు చేయడం వలన గిట్టుబాటు ధరలు దక్కక నష్టపోయారన్నారు. ఇప్పుడు పంట ఎక్కువగా ఉండటం వలన ధరలు పలుకుతున్నాయన్నారు. ఈసారి అరటికి కూడా ధరలు లేకపోవడం బాధాకరమని.. రైతులు పంటలు సాగు చేసే ముందే ఒక ప్రణాళిక ఉండాలన్నారు. అధికారులు కూడా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఒక పంట సాగు చేస్తే దిగుబడి సమయానికి ధరలు ఎలా ఉండొచ్చన్నది కూడా రైతులకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి విధానం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు అధికారుల వైపు నుంచి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. రైతులు తమ ఆలోచనలు పంచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.


ఆత్మకూరు మండలం సనప గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో సమస్యలు వివరిస్తున్న రైతు


ఏపీటీఎఫ్ సభ్యత్వం నమోదు చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

# ఏపీటీఎఫ్ సభ్యత్వం స్వీకరణ

**యాడికి. డిసెంబర్ 3 :**
మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సమస్యల స్వీకరణ, సభ్యత్వ స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉద్యోగుల వేతన సవరణ (పిఆర్‌సి) అమలు చేయాల్సి ఉండగా 8 సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురుచూస్తూ నిరాశ నిస్పృహకు లోనవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి 30 శాతం ఇంటీరియం రిలీఫ్ ఫండ్ పకటించాలన్నారు. . నూతన సంవత్సర కానుకగా ఇంకొక డిఏ ప్రభుత్వం ప్రకటించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అమలుపరుస్తున్న నూరు రోజుల కార్యాచరణ ప్రణాళిక నుండి సెలవు దినాలలో, సంక్రాంతి సెలవుల్లో ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు వారికి రావలసిన ప్రయోజనాలు కాలయాపన చేయకుండా సకాలంలో అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అధికారులు విద్యార్థులకు పంపిణీ చేసిన మూల్యాంకన పుస్తకాల వలన ఉపాధ్యాయులు ఎక్కువ సమయం వీటి కొరకే కేటాయించాల్సి ఉన్నందున బోధనకు అంతరాయం కలుగుతోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండైనా అధికారులు వీటి మీద పునః సమీక్షించుకోవాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయించడానికి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నూర్ మహమ్మద్, రామంజి గౌరవాధ్యక్షులు జయప్రసాదరావు జిల్లా కౌన్సిలర్ నబి రసూల్ కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రవికుమార్, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, లక్ష్మీనారాయణ రెడ్డి రామమోహన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి

### 1వ రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయానికి రూ. 3.60 కోట్లు మంజూరు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 3:**
నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 3.60కోట్ల దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈమేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు లేఖ పంపారు. ఆలయానికి రూ. 4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ. 3.60కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ కూడా పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# రైతులకు ఉలవలు పంపిణీ

### మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు

**రొళ్ల, డిసెంబర్ 3 :**
మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీ లో బుధవారం రైతులకు 80 శాతం సబ్సిడీ తో ఉలవలను మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పంపిణీ చేశారు. ఎం. స్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కల్లుమర్రి పంచాయతీ లోనీ కల్లుమర్రి, గంతలపల్లి, ఎల్లోటి, అగ్రంపల్లి, తడకలపల్లి రైతులకు బిఉలవలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పంచాయతీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డీలర్ల, ఫీల్డ్ అసిస్టెంట్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# యాడికిలో గ్రామ సభ

## ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి..

**యాడికి. డిసెంబర్ 3 :**
యాడికి పట్టణం కొండ కింద వీధి బోయ వీధిలో బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డ్రైనేజి, త్రాగునీరు, సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. వేములపాడు రోడ్డు లో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నడంతో వాటిని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తహసిల్దార్ ప్రతాపరెడ్డి. ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ ఎంపీడీవో శశికళ. డి ఈ ఎల్లం నాయుడు మండల ఇంజనీర్ వరప్రసాద్. ఏపీఎం చంద్రశేఖర్. తాడిపత్రి టిడిపి నాయకులు రవీంద్రరెడ్డి. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్. రంగయ్య. బాల ఆంజనేయులు. విశ్వనాథ్. మధురాజు. సచివాలయ అధికారులు, మండలటీ.డీ.పీ., జనసేన, బీ.జే.పీ. కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి సమస్యను వివరిస్తున్న వృద్ధురాలు


యాడికిలో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి. హాజరైన ప్రజలు

# గుత్తి డీజిల్ షెడ్‌లో మెగా రక్తదాన శిబిరం

**గుత్తి, డిసెంబర్ 3:**
గుంతకల్ డివిజన్ పరిధిలోని గుత్తిడీజిల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ 62 వార్షికోత్సవ సందర్భంగా బుధవారం గుత్తి డిఎల్ షెడ్ లో సీనియర్ డిఎంఈ, వివిధ విభాగాల అధికారులు రైల్వే కార్మికుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏడిఎంఈ జాన్ సాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ దక్షిణ భారత రైల్వేలో గుంతకల్ డివిజన్ తో పాటు గుత్తి డీజిల్ షెడ్ ఎప్పటికప్పుడు తన ప్రతిభను చాటుతూ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోగలుగుతుందన్నారు. దశాబ్దాల కాలంగా భారత రైల్వేలకు సేవలు అందిస్తూ ఇతర డివిజన్లోని అన్ని డీజిల్ షెడ్లకు గుత్తి డీజిల్ షెడ్ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. డీజిల్ షెడ్ ను ప్రగతి పథంలో నడపడంలో ఇక్కడి కార్మికులు ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డి ఎం ఈ రమేష్ ఎస్ఎస్సి జనరల్ మెకానికల్ శ్రీనివాస్ ఎస్ఎస్సి జనరల్ ఎలక్ట్రికల్ గోవిందరాజులు అనంతపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ పూజిత వారి సిబ్బంది కార్మిక సంఘ ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు .


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుంతకల్ డివిజన్ అధికారులు


రక్తదానం చేస్తున్న గుంతకల్ డివిజన్ అధికారులు. సిబ్బంది


రెడ్డి ప్రకాష్‌ను సన్మానించిన దృశ్యం

# పదవీ బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి ప్రకాష్

**ఘనంగా సన్మానించిన కార్యాలయ సిబ్బంది**

**అగళి, డిసెంబర్ 3 :**
అగళి మండలం జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా బుధవారం రెడ్డి ప్రకాష్ పదవీ బాధ్యతలు చేపట్టారు,ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ ఆధ్వర్యంలో ఆయనకు ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది పూలమాలలు వేసి శాలవాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ గుడిబండ మండలంలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పదోన్నతి పై జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా ఇక్కడికి బదిలీ పై వచ్చినట్లు రెడ్డి ప్రకాష్ తెలిపారు. సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్, ఈ ఓ ఆర్డి పద్మ,జూనియర్ సహాయకులు అమృతవల్లి,పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, పనిరాజ్,జీవన్, మహేష్, సురేష్,రాజునాయక్, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు, సచివాలయ సిబ్బంది చంద్రకళ,ఆనంద్,వీరేష్, తదితరులు పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్ ఐ శోభారాణి

# ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**ఎస్ఐ శోభారాణి ..**

**అగళి, డిసెంబర్ 3 :**
ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఎస్ ఐ శోభారాణి సూచించారు. మండలంలోని ఆటో డ్రైవర్లను బుధవారం ఉదయం ఎస్ఐ శోభారాణి పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు,రోడ్డు భద్రత కు తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. పరిమితికి మించి వాహనాలను స్పీడ్ గా నడపకూడదు అన్నారు. మద్యపానం సేవించి ఆటోలను నడపరాదని ప్రతి వాహనానికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలను నియమ నిబంధనలను అతిక్రమించినట్లైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీరాములు,కానిస్టేబుల్ శివకుమార్,రాజన్న, నాగరాజ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు,


ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్ ఐ శోభారాణి

# రైతన్న మీకోసం కార్యక్రమం

**తనకల్లు, డిసెంబర్ 3:**
తనకల్లు మండల పరిధిలోని టి సదుం సచివాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ చంద్ర నాయక్ , కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తోట్లి రెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్ తొట్లీ రెడ్డిషేకర్ రెడ్డి ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో మహాకూటమి ఏర్పడిన తర్వాత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద నాలుగు లక్షల 85 వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మంది రైతులకు ఖాతాలో 6, 310 కోట్ల జమ అదే విధంగా 90% డ్రిప్పు సబ్సిడీపై బిందు సేద్యం ద్వారా రైతులకు రూ,6,654 కోట్ల లబ్ధి చేకూరగా అదేవిధంగా సబ్సిడీపై మేలైన విత్తనాలు ఎరువుల పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు కళ్ళల్లో లో ఆనందం సంతోషం విరిసిందన్నారు. ఈ మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కొనియాడారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చంద్రనాయక్ , బుగిడే చంద్ర ,ఎంఈఓ కళ్యాణి హెచ్ఎం మురళి స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, సొసైటీ ప్రెసిడెంట్ వెంకటరమణప్ప , రవీంద్ర రెడ్డి లతో పాటు సచివాలయం సిబ్బంది వ్యవసాయ సిబ్బంది కృష్ణవేణి గణేష్ మణికంఠ రాజశేఖర్ వాటర్ మల్లికార్జున ఫీల్డ్ అసిస్టెంట్ పులి మహేష్ సాంబ ఇస్మాయిల్ నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు.


రైతన్న మీ కోసం కరపత్రాలతో రైతులు


రైతన్న మీ కోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న నేతలు

# దివ్యాంగులకు ఆత్మస్థైర్యాన్నిచ్చి ప్రోత్సహిద్దాం

**తల్లిదండ్రులు మరింత ప్రేమాభిమానాలు చూపాలి ..
ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు..
అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ..**

**హిందూపురం, డిసెంబర్ 3:**
విభిన్న ప్రతిభావంతుల్లో అటు కుటుంబ సభ్యులు ఇటు ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కృషి చేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి వికలాంగుడిలో ఏదో ఒక విధమైన విభిన్నమైన ప్రతిభ ఉంటుందన్నారు. ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అంధుడైన లూయీ బ్రెయిలీ ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా కృషి, పట్టుదలతో శ్రమించి అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలతో వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఎంతో ఉన్నత స్థాయిలో కూడా వికలాంగులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్థిరపడ్డారని, ఆలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని నిరుత్సాహానికి గురి కాకుండా ముందడుగు వేయాలన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేక చట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సాధారణ పిల్లల కంటే విభిన్న ప్రతిభావంతుల పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత ప్రత్యేక ఆదరాభిమానాలు ప్రదర్శించాలన్నారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు శిక్షణ ఇస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న పట్ల అభినందించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, పుల్లయ్య, న్యాయవాదులు మురళి, రవిచంద్ర, గురునాథ్, భవిత కేంద్రం శిక్షకులు లలిత, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కంపల్లి శైలజ

# హెచ్డి హళ్లిపంచాయతీలో రైతన్న మీకోసం కార్యక్రమం

**నియోజకవర్గం కల్చరల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న..**

**అగళి, డిసెంబర్ 3:**
మండల పరిధిలోని హల్లెకెర దేవరపల్లి గ్రామ పంచాయితీ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమం బుధవారం వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కల్చరల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం చాలా అద్భుతమైనదని రైతులకు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి, ఆదాయం పెంచుకునే విధంగా ప్రభుత్వం రైతన్నలకు సహకారం అందిస్తుందని అన్నారు. సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని అన్నారు. రైతులకు ఎంతో కష్ట సమయంలో ఎరువులు,90 శాతం సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలు,రైతన్నకు అన్నదాత పెట్టుబడి సాయం,నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు,తుఫాన్ సమయంలో రైతులకు అండదండగా ఉంటూ రైతుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అధిక మొత్తంలో పంటలు నష్టపోకుండా అధికారులతో సమన్వయం చేసి కాపాడిందన్నారు. ఇలా ఎన్నో కార్యక్రమాలను రైతుల కోసం చేపట్టిందన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద పెట్టుబడి సహాయంగా ఇప్పటికే రెండు విడతల్లో 14 వేల రూపాయలు ఖాతాలలో జమ చేసిందన్నారు. మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో రైతన్న మీకోసం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనంతరం రైతు కేంద్రసేవ కేంద్రం సిబ్బంది రైతులకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కల్చరల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న ఏపీవో మంజునాథ్ తో పాటు సేవా కేంద్రం సిబ్బంది విలేజ్ ఆర్టికల్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, యువ నాయకులు మంజునాథ్ బూతరాజు దేవరాజు బాబు వీఆర్వో లక్ష్మీదేవి రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీవో మంజునాథ్

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

**రైతు సేవాకేంద్రాల్లో రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహణ..
డ్రోన్ల వినియోగంపై వివరణ ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 3:**
రైతన్నలు వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే, అధిక దిగుబడులను సాధించవచ్చునని ఏడిఏ లక్ష్మా నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని 11 రైతు సేవ కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించారు. సంజీవపురంలో జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, గ్రామ ఉద్యాన అధికారి చరిత్, మండల ఉద్యాన అధికారి అమరేశ్వరి, శాస్త్రవేత్తలు మాధవి లత, త్రి కల మాధవి తదితరులు పాల్గొన్నారు. గత వారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ వర్క్ షాప్ ను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు అందజేస్తున్న పథకాలు అన్నదాత సుఖీభవ, సాగునీటి నిర్వహణకు సంబంధించిన రాయితీలు, ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీతో డ్రిప్పు పరికరాలు, ఇతర రైతులకు 90 శాతం రాయితీతో పంపిణీ గురించి వివరించారు. అగ్రిటెక్, సమర్థ నీటి యాజమాన్యం, డిమాండ్ ఆధారిత పంటలు సాగు వంటి అంశాలపై రైతులతో చర్చించారు. ముఖ్యంగా పంటల పర్యవేక్షణ, పురుగుల మందులు పిచ్చికారి కోసం డ్రోన్ల వినియోగం, సీజన్లో రైతులు ఎదుర్కొన్న సాగు సమస్యలు, అనుభవాలను ఈ వర్క్ షాప్ లో చర్చించారు. అలాగే రాబోయే మూడు పంటల సీజన్లకు సంబంధించి పంటల సాగు ప్రణాళికను రూపొందించడంపై అధికారులు రైతన్నలతో విస్తృతంగా చర్చించారు.


సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు .మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి

# రైతన్న మీకోసం వారోత్సవాలు

**అమరాపురం, డిసెంబర్ 3:**
అమరాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వారోత్సవాల గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో. కార్యాలయంలో ఎంపీడీవో రామారావు, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు విరూప సముద్రం గణేష్, మాట్లాడుతూ రైతన్న మీకోసం ద్వారా రైతును లాభసాటిగా నడపడానికి తెలుగుదేశం మరియు ఎన్డీఏ ప్రభుత్వాలుః ముందస్తు ప్రణాళికలు రైతు సేవా కేంద్రాల పరిధిలో తయారు చేస్తున్నామని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి తెలిపిన 5 సూత్రాలను క్లుప్తంగా వివరించారు. వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదు పీర్ , పలస పంచాయితీ కన్వీనర్ నాగరాజు ,, విరూప సముద్రం మంజునాథ్, రైతు సేవా కేంద్రాల అధికారులు, రైతులు, మండల నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు విరూప సముద్రం గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్

# ఉద్యోగుల సమయపాలన పనితీరే ముఖ్యం

**గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి రామ్మోహన్ నాయుడు ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 3:**
గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు విధిగా సమయపాలన పాటించి, ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందేలా చూడాలని సచివాలయ ప్రత్యేక అధికారి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిగా రామ్మోహన్ నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన ఎంపీడీవో నరసింహనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంజీఓ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. ఉద్యోగులు విధిగా సమయపాలన పాటించాలి. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వేగంగా అందించడంలో వారు పనితీరును మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు ఎంపీడీవో నరసింహా నాయుడు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్నా ఎంఇఓ శ్రీధర్

# అకడమిక్ ఫోరం కమిటీలు ఏర్పాటు

**రోళ్ల, డిసెంబర్ 3 :**
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రొళ్ళ మండలంలో బుధవారం ఎం ఇ ఓ శ్రీధర్ ఆధ్వర్యంలో అకడమిక్ ఫోరం కమిటీలు ఏర్పాటు చేసారు. ఈ కమిటీ మండలంలో పాఠశాలను సందర్శించి ఈ క్రింది సూచించిన విధులు నిర్వహిస్తారని ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమై పలు అంశాలను చర్చించారు. అకడమిక్ ఫోరం కమిటీ ఉన్నత పాఠశాల లకు ప్రాథమిక పాఠశాలలకు సమావేశం నిర్వహించారు.. ఉన్నత పాఠశాల కమిటీలో మండల విద్యాశాఖ అధికారి ఒకరు , కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు ఇద్దరు, ఆయా సబ్జెక్టుల్లో ఒక సీనియర్ ఉపాధ్యాయులు మందిప్రాథమిక పాఠశాల కమిటీలో మొత్తం 10మంది ఉంటారన్నారు. మండల విద్యాశాఖ అధికారి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఎస్ జి టి లు మొత్తం 7 మంది ఉంటారన్నారు. ఈరెండు కమిటీలను ఏర్పాటు చేసి సమావేశంలో చర్చించిన అంశాలు యుడైస్ లో వివరాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ అదే డేటాను రికార్డులో నమోదు చేయాలి. ఉన్నత పాఠశాలల్లో అకడెమిక్ పనితీరు సమీక్షలు, సబ్జెక్టులవారీగా రివ్యూలు నిర్దిష్ట కాల వ్యవధుల్లో పలుమార్లు నిర్వహించాలి. పాఠశాలలు వారానికి రెండుసార్లు అంతర్గత అకడెమిక్ సమీక్షలు జరిపి బోధనా-అభ్యాస పురోగతిని పరిశీలించాలి. సిబ్బంది ఆలస్యాలు/అనవసర హాజరు లోపాలు తగ్గించేందుకు కఠిన పర్యవేక్షణ చేయాలి. ప్రాథమిక తరగతులు (1, 2, 3) లో ఫౌండేషనల్ నైపుణ్యాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రతీ పాఠం/విషయం ముగింపులో సారాంశ వీడియోలు/ విజువల్స్ విద్యార్థులకు చూపించాలి. వాల్యూ ఎడ్యుకేషన్’ పుస్తకాలు అన్ని పాఠశాలల్లో ఉంటాయో లేదో ధృవీకరించి, ప్రభావవంతమైన వినియోగానికి చర్యలు తీసుకోవాలి. అన్ని పరిశీలనలు/పర్యవేక్షణ వివరాలు సమగ్రమైన ఫార్మాట్లలో నమోదు చేసి, సంబంధిత అధికారులకు డిజిటల్‌గా పంపాలని ఎం ఇ ఓ తెలిపారు.

# పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల తాత్కాలిక నియామకం

**ఎం ఇ ఓ శ్రీధర్ ..**

**రోళ్ల, డిసెంబర్ 3 :**
మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ ల తాత్కాలిక నియామకం కొరకు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. ఎం రాయపురం,హెూట్టే బెట్ట, రత్నగిరి, కాకి,హెచ్. టి. హళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పోస్ట్ చొప్పున తాత్కాలిక ప్రాతిపదికన స్కూల్ అసిస్టెంట్ (హిందీ) పోస్టులలో పనిచేయుటకు ఆసక్తి గల అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. నియామకం పూర్తిగా తాత్కాలికమని డిసెంబర్ 08 - 2025 నుంచి ఏప్రిల్ 2026 వరకు మాత్రమే నియామకం ఉంటుందన్నారు. గౌరవ వేతనం నెలకు 12,500 చొప్పున ఇస్తారన్నారు. డిసెంబర్ 05 వ తేదీ లోపల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అదే విధంగా స్థానికంగా ఉన్న అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది ఇతర మండలాల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చున్నారు.



# సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

**బెళగుప్ప, డిసెంబర్ 3 :**
గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ అనురాధ ధనుంజయ ప్రారంభించారు.



# ఐటం సాంగ్‌లతో పూజ అదుర్స్

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

# ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా



సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోకపోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహాన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.

ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు. రష్మిక మందన్నా ఆరో స్థానంలో నిలువగా.. లోక చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానం దక్కించుకుంది. ధడక్ సినిమాలో నటనకు గాను తృప్తి డిమ్రి ఎనిమిదో స్థానంలో నిలువగా.. రుక్మిణి వసంత్ 9వ స్థానం, రిషబ్ శెట్టి 10వ స్థానం దక్కించుకున్నారు దర్శకుల జాబితాలో ఐఎండీబీ విడుదల చేసిన డేటా ప్రకారం ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులు ఎవరు అనేది చూసుకుంటే. సైయారాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులలో అగ్ర స్థానంలో నిలిచాడు. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో ఎంట్రీ ఇచ్చిన షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ఈ ఏడాది రెండో స్థానంలో నిలిచాడు. కూలీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న లోకేష్ కనకరాజ్ మూడో స్థానంలో నిలువగా.. నిశాంఛీతో హిట్ అందుకున్న అనురాగ్ కశ్యప్ నాలుగో స్థానంలో, ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో హిట్ అందుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఐదో స్థానంలో నిలిచారు. ఆమిర్ ఖాన్‌తో సితారే జమీన్ పర్ లాంటి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఆరో స్థానంలో నిలువగా.. మెట్రో ఇన్ డినోతో అనురాగ్ బసు ఏడో స్థానంలో నిలిచాడు. మలయాళం కొత్త లోక సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు డొమినిక్ అరుణ్ ఎనిమిదో స్థానంలో చోటు దక్కించు కోగా.. ఛావా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ 9వ స్థానం, హోమ్ బౌండ్ చిత్రంతో నీరజ్ ఘైవాన్ 10వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు.

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్ ?




ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?

ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్‌అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫోటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.